Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10


మంగళవారం, ఆగస్టు 19, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ధర్మస్థళ కేసులో ట్విస్ట్.. తవ్వకాల నిలిపివేత



ధర్మస్థల సామూహిక ఖననాల కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. వందల మృతదేహాలను ఖననం చేశానని ప్రకటించుకున్న ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు మాట మార్చాడు. తనతో బలవంతంగా ఈ ప్రకటన చేయించారని సిట్ ఎదుట మరో ప్రకటన చేశాడు. ఈ నేపథ్యంలో.. ఆ వ్యక్తిని మరోసారి ప్రశ్నించడంతోపాటు తవ్వకాలను ఆపేయాలని సిట్ నిరణయించింది. 'నాకు ఒకరు పుర్రెను ఇచ్చి సిట్ అధికారులకు ఇవ్వాలని సూచించారు. న్యాయస్థానంలో అర్జీ కూడా వారే వేయించారు. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉంటున్నా' అని సోమవారం ఆ వ్యకతి ప్రకటించాడు. దీంతో ముసుగు వ్యక్తిని ప్రేరేపించిన వ్యక్తులకు నోటీసులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిట్ నేతృత్వం వహిస్తున్న ఐపీఎస్ అధికారి ప్రణబ్ మొహంతీ తెలిపారు.




## రాజకీయ పార్టీల్లో

# అనిశ్చితి



**హైదరాబాద్ ఆగస్టు 18, (voice Today)**

రాజకీయాలు అందరికీ ఒక పట్టానా అర్థం కానీ బ్రహ్మ పదార్థం. ఈ రంగంలో రోజు, రోజుకు మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నాటకంలో ఒక ఎపిసోడ్ ముగిసిందనుకునే లోపు మరో ఎపిసోడ్ కు తెర లేవడం జరుగుతూనే ఉంది. అలాగే అన్ని పార్టీల్లో ఒకేవిధమైన సమస్య పొడసూపడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వీటిలో కొన్నిటికి నాయకులు కారణమైతే, మరికొన్ని పరిస్థితులు కారణమవుతాయి. పరిస్థితులు ఎప్పుడూ ఏ విధంగా మార్పులు చెందుతాయో అర్థం కానీ పరిస్థితి.గడిచిన ఏడాది కాలంలో పరిస్థితి వేరు. ఈ నెల రోజుల్లో మారిన సమీకరణాలు వేరు. ఒక్కో ఇష్యూ తెరమీదకు వచ్చి అట్టే మాయమైపోతున్న తీరు పరికిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఎంత త్వరగా మార్పులు సంభవిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ను ఏవిధంగా ముప్పుతిప్పలు పెడదామని చేసిన ప్రయత్నాలు వారికే చుట్టుకొని, చివరికి వారి సమస్యలు వారే పరిష్కరించుకునేందుకే తలప్రాణం తోకకు వచ్చినట్లయింది. పదేళ్లు పాలించిన ప్రభుత్వం, తమకు ఎదురులేదని, తాము తప్ప ఈ రాజ్యాన్ని పాలించే అర్హత ఎవరికి లేదని, ప్రజలకు వేరే ప్రత్యామ్నాయం లేదని విర్రవీగుతున్న సమయంలో, ఎవరూ ఊహించని ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. అధికార మత్తులో జోగుతున్న అప్పటి ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో తమ ప్రభుత్వంపై విశ్వాసం రోజు రోజుకు తిరిగిపోతున్నది అనే వాస్తవాన్ని గ్రహించలేకపోయారు. ఒకటి, రెండు రాజకీయ మార్పులు సూచనప్రాయంగా కనిపించినా, వాటిని పట్టించుకోలేదు. పర్యవసానంగా వెళ్ళూనుకొని ఉన్న భారీ వృక్షం ఒక్క గాలివానకు పడిపోయినట్లు పార్టీ కకావికలమైంది. ఆ వృక్షాన్ని నమ్ముకొని గూళ్లు కట్టుకొని జీవిస్తున్న కొన్ని పక్షులు విపత్తును ముందే గ్రహించి వేరే వృక్షాన్ని ఆశ్రయించగా, పసిగట్టలేని కొద్దిమంది మాత్రం అలాగే ఉండిపోయి పడిపోయిన శకలాలు మళ్ళీ జీవం పోసుకుంటాయేమోనని ఆశగా ఎదురుచూస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని అస్థిర పర్చడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోగా, వారికే భూమరంగ్ అవుతున్నాయి. పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు, కార్యకర్తలను, నాయకులను కార్యోన్ముఖులను చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. సమస్యల మీద సమస్యలు చుట్టుముట్టడంతో పాటు ఇంటిపేరు పెద్దాయనకు తలనొప్పిగా పరిణమించింది. పార్టీలో పెద్దాయన తరువాత తామే అంటూ ప్రత్యక్షంగా ఇద్దరు, పరోక్షంగా నలుగురు ఆధిపత్యం చెలాయించేందుకు పోటీపడుతుండడంతో పెద్దాయన వారిని ఏవిధంగా సంజాయించాలనే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. అధికారంలో ఉండగా చిన్న సమస్యలుగా వీటిని

(మిగతా 2వ పేజీలో)

# పిల్లల్ని కననున్న రోబోట్స్..



బీజింగ్, ఆగస్టు 18, (voice Today)

సాంకేతిక విప్లవం మనిషిని సోమరిని చేస్తోంది. అవసరమైన ఆవిష్కరణలతోపాటు అవసరం లేని ఆవిష్కరణలూ మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇవి మనిషిని లేజీగా చేస్తున్నాయి. కనీస పనులు కూడా చేసుకోకపోవడంతో చాలా మంది శారీరక వ్యాయామం లేక రోగాల బారిన పడుతున్నారు. ఒకవైపు ఒంటికి శ్రమ ఉండాలని ఉదయం, సాయంత్రం మైదానాల్లో కసరత్తు చేస్తున్నారు. జిమ్ముల్లో కొవ్వు కరగదీసుకుంటున్నారు. మరోవైపు ఇంటి పనులకు యంత్రాలను సమకూర్చుకుంటున్నారు. అమ్మతనం అనేది స్త్రీకి గొప్ప వరం. ప్రతీ మహిళ మాతృత?్వం కోసం ఎదురు చూస్తుంది. కానీ పెరుగుతున్న టెక్నాలజీ, గ్లామర్ మోజు ఇప్పుడు అమ్మతనాన్ని అంగడి వస్తువును చేసింది. ఇప్పటికే అద్దె గర్భాల్లో పిల్లలను పెంచుతున్నారు. ఇక ఇప్పుడు చైనా దీనికి సాంకేతికతను జోడించింది. మరో అద్భుతమైన ఆవిష్కరణకు సిద్ధమవుతోంది. కృత్రిమ గర్భంతో పిల్లలను జన్మనిచ్చే రోబోను అభివృద్ధి చేస్తూ, సంప్రదాయ గర్భధారణ పద్ధతులకు ప్రత్యామ్నాయాన్ని అందించే దిశగా అడుగులు వేస్తోంది. సింగపూర్‌లోని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన డా. జాంగ్ కిఫెంగ్ నేతృత్వంలో ఈ పరిశోధన కొనసాగుతోంది. 2026 నాటికి ఈ రోబో ప్రోటోటైప్ సిద్ధం కానుంది. దీని ధర సుమారు రూ.12.96 లక్షలుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఈ రోబో కీలక భాగం కృత్రిమ గర్భం, ఇది సహజ గర్భధారణ ప్రక్రియను అనుకరిస్తుంది. ఈ రోబోలో అమ్నియోటిక్ ఫ్లూయిడ్‌ను పోలిన కృత్రిమ ద్రవంతో నిండిన గర్భాశయం ఉంటుంది. శిశువు అభివృద్ధికి అవసరమైన పోషకాలను ఒక ట్యూబ్ ద్వారా సరఫరా చేస్తారు. ఈ సాంకేతికత సంప్రదాయ ఇన్‌క్యుబేటర్లకు భిన్నంగా, గర్భం దాల్చినప్పటి నుంచి

(మిగతా 2వ పేజీలో)

# 23తర్వాత ఎన్నికల నోటిఫికేషన్



**హైదరాబాద్, ఆగస్టు 18 , (voice Today)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నేడు ఉదయం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సందిగ్ధత, ఎన్నికల నిర్వహణకు సంబంధించి విధించిన గడువుపై చర్చించారు. సెప్టెంబర్ చివరి నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు విధించిన గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించనున్నారనే దానిపై ఓ క్లారిటీ వచ్చేందుకు కీలకంగా భావిస్తున్న PAC సమావేశం తేదీ ఖరారుపై ఇరువురూ చర్చించినట్లు తెలుస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సెప్టెంబర్ నెలాఖరులోపు ఎన్నికలను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ.. బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా తేలకపోవడంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ అంశాలపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ

(మిగతా 2వ పేజీలో)




# మార్వాడి గో బ్యాక్ ఉద్యమమా..

హైదరాబాద్, ఆగస్టు 18, (voice Today)


%మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం తెలంగాణ వ్యాప్తంగా ఊపందుకుంటోంది. అయితే దీనిని రాజకీయ ఉద్యమంగా కొందరు కొట్టిపారేస్తున్నారు. బీజేపీకి అండగా నిలిచే మార్వాడీలను అణిచివేసేందుకు ఈ ఉద్యమం పుట్టిందని బీజేపీ ఆరోపిస్తుండగా, మరొకవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కూడా మార్వాడీ గో బ్యాక్ ఉద్యమానానికి అండగా నిలుస్తుండటంతో దీనికి రాజకీయ రంగు పులుముకుంది. ఈ ఉద్యమం పురుడు పోసుకోవడానికి ప్రధాన కారణం ఒక మార్వాడీ తన కారును తీయమని అడిగిన తెలంగాణ యువకుడిని చితకబాదడంతోనే తలెత్తిందని చెబుతున్నారు. ఎక్కడి నుంచో ఇక్కడకు బతకడానికి వచ్చిన వారు దాడులకు దిగుతున్నారంటూ తొలుత సోషల్ మీడియాలో మొదలయిన ఉద్యమం తర్వాత వీధుల్లోకి చేరింది. మార్వాడీలు ఇక్కడకు వచ్చి వ్యాపారాలు చేయడమే కాకుండా ఇక్కడి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని ప్రధానంగా కొందరు ఆరోపిస్తున్నారు. అయితే ఈ నెల 18వ తేదీన ఆమనగల్లు బంద్ కు తొలుత పిలుపునిచ్చినప్పటికీ దానిని వాయిదా వేసుకున్నారు. మార్వాడీ సంఘాల నేతలతో చర్చలున్నందున బంద్ ను వాయిదా వేయనున్నట్లు ప్రకటించారు. అయితే మార్వాడీలు వ్యాపారాలు చేసుకుంటూ బతకవచ్చని, అదే సమయంలో ఉపాధి అవకాశాలు స్థానికులకు కల్పించాలని, వారు కనీసం జీఎస్టీ, రాష్ట్ర పన్నులు కూడ చెల్లించడం లేదని, ఆన్ లైన్ నగదు లావాదేవీలను వారు అనుమతించడం లేదని, దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తుంది.మరొకవైపు బీజేపీ నేతలు దీనిని ఖండిస్తున్నారు. మార్వాడీలను బీజేపీకి దూరం చేయడానికే ఈ రకమైన ఉద్యమాన్ని తెరమీదకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తీసుకువచ్చాయని

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

మంగళవారం,
ఆగస్టు 19, 2025

# రాజకీయ పార్టీల్లో అనిశ్చితి



గోటితో తీసివేసిన పెద్దాయనకు అధికారం కోల్పోయిన మరుక్షణం ఈ సమస్యలే పెనుభూతాలుగా మారాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఏవిధంగా మంత్రాంగం చేయాలనే విషయంలో పెద్దాయన ఫాంహౌస్ నుంచి సంధిస్తున్న ఒక్కో అస్త్రం కొద్దిదూరం ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకునే లోపే అంతర్ధానం అవడం కనిపిస్తోంది.లిక్కర్ కేసులో జైలుకు వెళ్లివచ్చిన తరువాత వ్యక్తిగతంగా ప్రజల్లోకవిత ప్రాభవం ఈమేరకు ఉందని పెద్దాయన పరీక్షించేందుకు చేసిన ప్రయత్నం పార్టీలో వేరేలా ప్రకంపనలకు దారితీసింది. జాగృతి పేరుతో కవిత దూకుడు పార్టీలో కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. కొన్ని విషయాలపై పార్టీ నాయకులన్నా ముందే స్పందించడం, కార్యక్రమాల నిర్వహణతో కంటిగింపయ్యింది. ఒక దశలో పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లుగా భావించే ఒకరిద్దరు నాయకులపై చేసిన వ్యాఖ్యలు గందరగోళ పరిస్తితులకు దారితీశాయి. పార్టీ వీడి కొత్త కుంపటి పెట్టే అవకాశాలున్నాయని కూడా ఊహాగానాలు ఊపందుకున్నాయి.బీసీ రిజర్వేషన్లపై ఏకంగా 72 గంటల దీక్ష చేస్తానని ప్రకటించిన కవిత 24 గంటలు కాకముందే అకస్మాత్తుగా దీక్ష విరమించుకోవడం వెనుక పెద్దాయన ఆదేశాలున్నట్లు వార్తలు వచ్చాయి. అన్న చెల్లెళ్ళు రాఖీతో నైనా ఏకం అవుతారని భావించిన ఆ పార్టీ నాయకులు నిరాశకు గురయ్యారు. ప్రతీరోజు ఏదోవిధంగా వార్తల్లో వ్యక్తిగా మైలేజ్ అందుకున్న కవిత ఒక్కసారిగా మౌనం వహించడానికి కారణాలు ఏమై ఉంటాయనే విషయంలో చర్చ ఊపందుకుంది. ఆ తరువాత కొడుకు చదువుల కోసం 15 రోజులు అమెరికా ప్రయాణం పెట్టుకున్న కవిత తిరిగి వచ్చే వరకు పరిస్థితిపై వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు.మంత్రి పదవి కోసం అంగలారుస్తూ నోటికి వచ్చిందలా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. రోజు, రోజుకు కొత్త రకం గళం విప్పుతున్న కోమటిరెడ్డి ఎపిసోడ్ ఎలా ముగుస్తుందని చర్చ కాంగ్రెసులో అంతర్గతంగా జరుగుతోంది. కానీ ఒక్క అన్న తప్ప ఎవరూ ఈ విషయంలో నోరు మెదపడం లేదు. కోమటిరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి ఊకోబెడతారా.? లేక ఆయనే విసిగిపోయి ఊకుంటారా..? అని కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.కేసీఆర్ కు అనుంగు అనుచరుడైన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎటు వెళ్తాడో అనే ఎపిసోడ్ మాత్రం వారం రోజులు షేక్ చేసింది. బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన "గువ్వ"ల ఏ గూటికి చేరుతుందో అనే విషయంలో చర్చ ఊపందుకుంది. చివరకు ఊహించినట్లుగానే బీజేపీ లో చేరడంతో ఆ ఎపిసోడ్ కు తెరపడింది.బీజేపీలో అధ్యక్ష ఎన్నికలు పార్టీలో విభేదాలను బహిర్గతం చేశాయి. కట్టర్ హిందుత్వ వాది ఆయన రాజా సింగ్ ఈ పరిణామాలతో పార్టీకి రామ్.. రామ్ చెప్పాల్సివచ్చింది. బయటికి వచ్చిన రాజసింగ్ మళ్లీ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా ఫలితం లేకపోవడంతో ఆయన అటు కాంగ్రెస్, బీఆర్ఎస్ లో చేరలేక, ఇటు బీజేపీకి దూరమై ఏకాకిగా మిగిలిపోయాడు.అధికార పార్టీ నుంచి ప్రతిపక్షాల వరకు అన్ని పార్టీల్లో బేధాభిప్రాయాలు, అభిప్రాయ బేధాలు పొడసొపుతూనే ఉంటాయి. కొన్ని వాటంతట అవే సద్దుమణుగుతాయి. కొన్ని నాయకత్వ చొరవతో పరిష్కారమవుతాయి. ఏదోవిధంగా వార్తలకు ఎక్కాలని, ప్రతీ రోజు తనపేరు మారుమోగాలని ఒకటి, రెండు మీడియాలో కామెంట్ చేయడం, సోషల్ మీడియాలో వైరల్ కావడం, వాటిపై విశ్లేషణలతో హైలైట్ కావడం, వాటిని ఆధారంగా చేసుకొని ప్రత్యేక ఇంటర్వ్యూలు ప్రసారం చేయించుకొని తమకుతామే పెద్ద నాయకుడిగా ఊహించుకోవడం పరిపాటిగా మారింది. తద్వారా కొన్ని పెయిడ్ మీడియా వ్యవస్థలు సొమ్ము చేసుకునేందుకు ఉపయోగించుకుంటున్నాయి.

# రథయాత్రలో విషాదం





హైదరాబాద్ సిటీ/రామాంతపూర్: భక్తజనం భజనలు, నృత్యాలు, జయజయ ధ్వానాల మధ్య ఆనందపారవశ్యంతో సాగుతున్న ఆ రథయాత్ర చివరికి తీవ్ర విషాదంగా ముగిసింది. రథాన్ని లాగుతున్న భక్తులు విసిరివేసినట్లుగా ఎగిరి దూరంగా పడ్డారు. వారిలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలొదిలారు. ఫలితంగా అప్పటిదాకా ఉన్న గొప్ప ఆధ్యాత్మిక వాతావరణం కాస్తా ఆప్తులను కోల్పోయినవారి రోదనలతో తీవ్ర విషాదకరంగా మారిపోయింది. ఘోర విద్యుదాఘాతం మిగిల్చిన దారుణం ఇది!! రామాంతపూర్ గోకుల్‌నగర్‌లో ఆదివారం జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో సంభవించింది. యాదవ సంఘం తరఫున శ్రీకృష్ణుడి రథయాత్ర నిర్వహిస్తుండగా పైన 11కేవీ హైటెన్షన్ విద్యుత్తు వైరు నుంచి ఇనుప రథానికి విద్యుత్తు ప్రసరణ జరిగింది. ఫలితంగా రథాన్ని లాగుతున్న భక్తులు తీవ్ర విద్యుదాఘాతానికి గురయ్యారు. హైటెన్షన్ వైర్ల మధ్య నిరుపయోగంగా ఉన్న ఓ కేబుల్ వైరు ముక్క ఘోర ప్రమాదానికి కారణమైంది! ఉప్పల్ పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. కురుస్తున్న వర్షాన్ని లెక్క చేయకుండా గోకుల్‌నగర్ నుంచి రాత్రి 8:30 నుంచి 9 మధ్య భక్తులు ఉత్సాహంగా రథయాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర ఆర్టీసీ కాలనీ, పాత రామాంతపూర్, ఎండోమెంట్ కాలనీల మీదుగా సాగుతూ అర్ధరాత్రి 12:30 గంటలకు తిరిగి గోకుల్‌నగర్‌లోని యాదవసంఘం భవన సమీపంలోకి చేరుకుంది. మరో 100 మీటర్ల దూరం వెళితే యాత్ర ముగిసేదే! అయితే ఆ రథాన్ని లాగుతున్న వాహనం మొరాయించింది. ఫలితంగా రథం ముందుకు కదలకపోవడంతో కొందరు యువకులు ఆ వాహనాన్ని పక్కకు తీసి.. చేతులతోనే రథాన్ని లాగేందుకు సిద్ధమయ్యారు. నిర్వాహకుడు రవీందర్ యాదవ్, సంఘం చైర్మన్ కుమారుడు కృష్ణ యాదవ్‌తో పాటు సురేశ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డి, ఎంపీ కిషన్ రెడ్డి గన్‌మన్ శ్రీనివాస్, వాహనంతో వచ్చిన గణేశ్, డెకరేషన్ బాయ్ మహేశ్ రథాన్ని లాగారు.


### ఆ కేబుల్ వైర్ తునక లేకపోయివుంటే..

రథాన్ని లాగుతుండగా పైన విద్యుత్తు తీగలు రథానికి అడ్డుగా ఉన్నాయని గుర్తించారు. ఆ వైర్లను కర్రతో పైకి లేపడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో విద్యుత్తు తీగ నుంచి కిందకు వేలాడుతున్న ఒక కేబుల్ వైరు ముక్క ఇనుప రథానికి తగిలింది. ఆ ముక్కలోని కాపర్ వైరు.. అటు 11కేవీ హైటెన్షన్ వైరుకు, ఇటు రథానికి తగలడంతో విద్యుదాఘాతం సంభవించింది. రథాన్ని లాగుతున్న తొమ్మిది మంది దూరంగా ఎగిరిపడ్డారు. వారిలో కృష్ణ యాదవ్ (21), సురేశ్ యాదవ్ (34), శ్రీకాంత్ రెడ్డి (35), రుద్ర వికాస్ (39), రాజేంద్ర రెడ్డి (45) విద్యుదాఘాతంతో మృతిచెందారు. మహేశ్, రవీందర్ యాదవ్, గణేశ్, శ్రీనివాసకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం వేర్వేరు ఆస్పత్రలకు తరలించారు. వీరిలో మహేశ్‌కు చికిత్స చేసి ఇంటికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుల్లో కృష్ణ అవివాహితుడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గాంధీకి చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. గాయపడ్డవారికి చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరగడంతోనే ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారని, కలెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని వెల్లడించారు. నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# గలగలా గోదారి.. బిరబిరా కృష్ణమ్మ!



హైదరాబాద్: బిరబిరా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. గలగలా గోదావరి ఉరుకులు పరుగులు పెడుతోంది. కృష్ణా పరీవాహకంలో ఆల్మట్టి నుంచి ప్రకాశం బరాజ్ వరకు.. గోదావరి పరీవాహకంలో సింగూరు నుంచి ధవళేశ్వరం బరాజ్ వరకు అన్ని ప్రాజెక్టుల గేట్లను ఎత్తివేయడంతో ఉభయ నదులు స్వేచ్ఛగా పరుగెడుతూ కడలిలో కలిసిపోతున్నాయి. కృష్ణా పరీవాహకంలో ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జూరాల ప్రాజెక్టులోకి 1.85 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.79 లక్షల క్యూసెక్కులను వదిలేస్తున్నారు. జూరాల, తుంగభద్ర నుంచి వస్తున్న వరదతో శ్రీశైలంకు ఇన్‌ఫ్లో భారీగా పెరిగింది. సోమవారం సాయంత్రం శ్రీశైలం జలాశయానికి 3.29 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 10 గేట్లను 12 అడుగుల మేర పైకెత్తి 4.03 లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు విద్యుదుత్పత్తి ద్వారా మరో 66,099 క్యూసెక్కులను విడుదల చేస్తుండడంతో సాగర్‌లోకి 3.05 లక్షల క్యూసెక్కులకు వరద చేరుతోంది. సాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా 299.74 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 26 గేట్లను పైకెత్తి 2.25లక్షల క్యూసెక్కులను కిందికి విడుదల చేస్తున్నారు. విద్యుదుత్పత్తి ద్వారా 28,826 క్యూసెక్కులను కిందికి విడుదల చేస్తుండటంతో పులిచింతల ప్రాజెక్టుకు వరద ప్రవాహం 2.47 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. దీంతో 10 గేట్లను పైకెత్తి 2.93 లక్షల క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా మరో 16 వేల క్యూసెక్కులను కిందికి విడుదల చేస్తున్నారు. గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువన మహారాష్ట్రలోని జైక్వాడ్ ప్రాజెక్టు గరిష్ట నిల్వ సామర్థ్యం 102.73 టీఎంసీలు కాగా, నిల్వలు 97.86 టీఎంసీలకు చేరాయి. రాష్ట్రంలో మంజీరపై ఉన్న సింగూరు ప్రాజెక్టుకి 36,309 క్యూసెక్కుల వరద వస్తుండగా, 19.6 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 40,821 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న నిజాంసాగర్ గరిష్ట సామర్థ్యం 17.8 టీఎంసీలు కాగా, 95,000 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 14.98 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 1.25లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీరామ్‌సాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా, ప్రాజెక్టుకి 1.17 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 72.99 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 39 గేట్లను పైకెత్తి 2 లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కడెం ప్రాజెక్టు సామర్థ్యం 4.7 టీఎంసీలు కాగా, 34,493 క్యూసెక్కుల వరద పోటెత్తడంతో 3.61 టీఎంసీల నిల్వ కొనసాగిస్తూ, 34,194 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.



## పిల్లల్ని కననున్న రోబోట్స్..

శిశు జననం వరకు పూర్తి ప్రక్రియను నిర్వహిస్తుంది. ఈ సాంకేతికత జంతు పరీక్షలలో విజయవంతమైన ఫలితాలను చూపించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు దీనిని హ్యూమనాయిడ్ రోబోలో అనుసంధానించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇనుములో హృదయము మొలిచెనే అని ఓ సినీకవి రాసినట్లుగా.. ఇనుములో ఇప్పుడు శిశువు ప్రాణం పోసుకోబోతోంది. ఈ రోబో ఆవిష్కరణ వైద్య, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురాగలదు. సంతానలేమి సమస్యలతో బాధపడే జంటలకు ఇది కొత్త ఆశాకిరణంగా మారవచ్చు. సంప్రదాయ గర్భధారణ భారాన్ని తప్పించుకోవాలనుకునే యువతకు ఈ సాంకేతికత ఒక ప్రత్యామ్నాయంగా ఉపయోగపడవచ్చు. అయితే, ఈ సాంకేతికత సామాజిక నిర్మాణాలపై, ముఖ్యంగా కుటుంబ వ్యవస్థ, తల్లి-శిశు బంధంపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి.కృత్రిమ గర్భంలో శిశువు పెరగడం మానవ సంబంధాలపై ఎలాంటి మానసిక ప్రభావం చూపుతుంది? ఈ పద్ధతిలో జన్మించిన శిశువుల హక్కులు, వారి గుర్తింపు ఎలా ఉంటుంది? ఈ సాంకేతికత దుర్వినియోగం కాకుండా చూసేందుకు ఎలాంటి చట్టపరమైన చర్యలు అవసరం? ఈ ప్రశ్నలకు సమాధానాలు కనుగొనేందుకు చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ అధికారులతో కైవా టెక్నాలజీ సంప్రదింపులు జరుపుతోంది. సమాజం ఈ సాంకేతికతను ఎలా స్వీకరిస్తుందనేది ఇంకా చర్చనీయాంశంగా మిగిలిపోయింది. ఇక ఈ రోబో రూ.12.96 లక్షల ధరతో అందుబాటులో ఉంటుందా అనే సందేహం కలుగుతోంది. అయినప్పటికీ, సంతానలేమి చికిత్సలకు ప్రస్తుతం ఖర్చువుతున్న మొత్తాలతో పోలిస్తే, ఈ ధర సమంజసంగా కనిపిస్తోంది. ఈ సాంకేతికత వాణిజ్యపరంగా విజయవంతమైతే, భవిష్యత్తులో ధరలు తగ్గే అవకాశం ఉంది.కృత్రిమ గర్భంతో రోబో శిశు జననం అనేది సైన్స్ ఫిక్షన్ నుంచి వాస్తవంగా మారుతున్న ఒక అద్భుతమైన ఆలోచన. ఈ సాంకేతికత సంతానలేమి సమస్యలను పరిష్కరించడంలో, గర్భధారణ సవాళ్లను తగ్గించడంలో గణనీయమైన పాత్ర పోషించగలదు. అయితే, దీని నీతి, సామాజిక, చట్టపరమైన పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

## 23 తర్వాత ఎన్నికల నోటిఫికేషన్

రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం ఈ నెల 23న సాయంత్రం 5 గంటలకు గాంధీ భవన్‌లో జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఈ సమావేశాన్ని నిర్వహించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు సూచించారు.ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు వంటి ప్రముఖులు పాల్గొన్నారు. పీఏసీ సమావేశంలో బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సంస్థాగత నిర్మాణం వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 16, 17 వ తేదీల్లో పీఏసీ సమావేశం నిర్వహించాల్సి ఉండగా అది కుదరలేదు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఒక మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సెప్టెంబర్ చివరినాటికి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కానందున కోర్టును గడువు కోరతామని పరోక్షంగా సంకేతాలిచ్చారు. పీఏసీ సమావేశంలో మెజారిటీ సభ్యుల అభిప్రాయాల ప్రకారం ఎన్నికల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. దీంతో అధికార పార్టీ ఎన్నికలకు సిద్ధమవుతుందా లేక వాయిదా కోరుతుందా అనేది ఉత్కంఠగా మారింది. ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై క్షేత్రస్థాయిలో ప్రజలు, ఆశావహులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో పాలక వర్గాలు లేకపోవడం వల్ల నిధుల విడుదల జరగడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోయాయని, సమస్యలు పేరుకుపోతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు పీఏసీ సమావేశం వైపు ఆసక్తిగా చూస్తున్నారు. పీఏసీ సమావేశం తర్వాత అధికార పక్షం ఏం నిర్ణయం తీసుకుంటుందనేది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది

## మార్వాడి గో బ్యాక్ ఉద్యమమా..

ఆయన ఆరోపించారు. మార్వాడీలు రాష్ట్రానికి ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. పెట్టుబడులు తెచ్చే వారిని తరిమేస్తారా? అని ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు మార్వాడీల వైఖరిని వ్యతిరేకిస్తూ గోరటి రమేష్ పాటపాడటంతో అతని అరెస్ట్ మరింత ఉద్రిక్తతకు దారితీసింది. హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణలోని ప్రధాన నగరాల్లో మార్వాడీలు వ్యాపారాలు చేసుకుంటున్నారని, వారికి రాజకీయం అంటగడితే ఎలా అని కమలనాథులు ప్రశ్నిస్తున్నారు. భారత్ లో ఎక్కడైనా జీవించే హక్కు అందరికీ ఉంటుందని వాదిస్తున్నారు.మార్వాడీ గో బ్యాక్ ఉద్యమాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు వెనకుండి నడిపిస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. తాము కూడా రోహింగ్యాలు గో బ్యాక్ నినాదాన్ని అందుకుంటామని, వారిని కూడా తెలంగాణ నుంచి ప్రభుత్వం పంపించి వేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు ఎవరూ మార్వాడీ గో బ్యాక్ ఉద్యమంపై స్పందించడం లేదు. అలాగే బీఆర్ఎస్ అగ్ర నేతలు కూడా ఈ ఉద్యమానికి దూరంగా ఉన్నారు. కేవలం ఆ రెండు పార్టీల క్యాడర్ పాల్గొంటే అది స్థానిక అంశాలకు సంబంధించిందని ఆ పార్టీలు వాదిస్తున్నాయి. మొత్తం మీద తెలంగాణలో మరొక ఉద్యమం ఎన్నికలకు ఇన్నేళ్లకు ముందు రూపుదిద్దుకోవడం రాజకీయంగా ఎవరికి లాభమో తెలియదు కానీ.. క్షేమకరం కాదని పలువురు తెలంగాణ సామాజికవేత్తలు అంటున్నారు

మార్వాడీ గో బ్యాక్' ప్రచారం రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ఈ ఉద్యమానికి పిలుపునివ్వగా కేంద్ర మంత్రి బండి సంజయ్ దీనిపై తీవ్రంగా స్పందించారు. ఈ ప్రచారం హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర అని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ఇవాళ ఉదయం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ఒక్క కొత్త మార్వాడీ షాపు పెట్టినా ఊరుకోమని హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే ' మార్వాడీ గో బ్యాక్ ' ఉద్యమం చేపడతామని, వారు తెలంగాణను వదిలి వెళ్లే వరకు పోరాటం చేస్తామని ప్రకటించారు. మార్వాడీ వ్యాపారులు జీఎస్టీ కట్టరని, బిల్లు ఇవ్వరని, ఇక్కడ సంపాదించిన డబ్బును గుజరాత్, రాజస్థాన్‌కు తరలిస్తారని ఆయన ఆరోపించారు. బీజేపీ మార్వాడీల చందాలతోనే బతుకుతోందని, అందుకే బండి సంజయ్ వారికి మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. సోమవారం నాటి ఆమనగల్ బంద్‌తో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.మరోవైపు, కేంద్ర మంత్రి బండి సంజయ్ 'మార్వాడీ గో బ్యాక్' ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. ఇది హిందూ సమాజాన్ని చీల్చడానికి జరుగుతున్న మహా కుట్ర అని ఆయన ధ్వజమెత్తారు. కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఈ డ్రామాలను నడిపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. మార్వాడీలు హిందూ మతానికి అనుకూలంగా ఉన్నందునే వారిపై కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు.

# అదృశ్య ఆయుధంగా జియోస్పేషియల్ టెక్నాలజీ

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఇస్రో మాజీ శాస్త్రవేత్త వై.పద్మజ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఆధునిక యుద్ధంలో జియోస్పేషియల్ టెక్నాలజీని 'అదృశ్య ఆయుధం'గా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ సీనియర్ శాస్త్రవేత్త, ట్రిబుల్ ఐటీ పీహెచ్ డీ స్కాలర్ వై.పద్మజ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'జియో–స్పేషియల్ ఆపరేషన్స్, రిమోట్ సెన్సింగ్ యొక్క అనువర్తనాలు' అనే అంశంపై సోమవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు.

అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, జియోస్పేషియల్ సాంకేతికత శత్రు స్థావరాలు, అక్కడి భూభాగ పరిస్థితులు, నిర్దిష్ట లక్ష్యాలను ఛేదించే ప్రణాళికలను రచించడానికి తోడ్పడుతుందని చెప్పారు. జియో భూమిని సూచిస్తుందని, స్పేషియల్ అనేది భూమిపై ఉన్న వస్తువుల రేఖాగణిత లక్షణాలను సూచిస్తుందన్నారు. నిర్ణయం తీసుకోవడం, ట్రాఫిక్ నిర్వహణ, పట్టణ–మౌలిక సదుపాయాల ప్రణాళిక, హిమానీనద పర్యవేక్షణ, ఎడారీకరణ, అటవీ నిర్మూలన అధ్యయనాలు, కాలుష్య ట్రాకింగ్, సరిహద్దు నిఘా, సముద్ర భద్రతలో జియోస్పేషియల్ టెక్నాలజీల కీలక పాత్రను ఆమె వివరించారు. రియల్ టైమ్ జియోస్పేషియల్ మ్యాపింగ్ ఇ–కామర్స్, ఫుడ్ డెలివరీ, రైడ్–షేరింగ్ ప్లాట్‌ఫాముల వంటి ఆధునిక అనువర్తనాలకు శక్తినిస్తుందని పద్మజ తెలిపారు. లాజిస్టిక్స్ కంపెనీలు తమ రవాణా మార్గాలను మెరుగుపరచడానికి, ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి జియోస్పేషియల్ విశ్లేషణలను ఎలా ఉపయోగిస్తాయో ఆమె వివరించారు. 1957 నుంచి అంతరిక్ష శిథిలాల సవాళ్ల గురించి పద్మజ ప్రస్తావిస్తూ, వాటిని సరిగా నిర్వహించకపోతే, అవి భవిష్యత్ అంతరిక్ష కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తాయని హెచ్చరించారు. జూలై 30న శ్రీహరికోట నుంచి ఇస్రో జీఎస్ఎల్వీ–ఈ16 ద్వారా జరిగిన NISAR ఉపగ్రహ ప్రయోగం గురించి, మానవ జీవితాన్ని, ప్రపంచ స్థిరత్వాన్ని గణనీయంగా పెంచుతున్న ఇతర కమ్యూనికేషన్, రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల గురించి ఆమె విద్యార్థులకు విడమరిచి చెప్పారు. ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ఈ ఆతిథ్య ఉపన్యాసం ముగిసింది. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, సత్కరించడంతో పాటు విద్యార్థులకు పరిచయం చేశారు.



## ఇస్నాపూర్‌లో బండరాజు అధ్యక్షతన నూతన అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఏర్పాటు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు మండలం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ నూతన అంబేద్కర్ యువజన సంఘం కమిటీని ఏర్పాటు చేశారు. గత 12 సంవత్సరాలుగా సంఘానికి వెన్నెముకగా ఉండి, అనేక సేవా కార్యక్రమాలు చేసిన బండరాజు అధ్యక్షతన ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ,వారిని ప్రోత్సహించే దిశగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంబల దుర్గాప్రసాద్ హాజరయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా గంగుల శ్యాముల్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన బండరాజు, యువతను ప్రోత్సహించడం కోసం తాను 12 సంవత్సరాలుగా కృషి చేశానని తెలిపారు.అంబేద్కర్ సంఘానికి ఒక దశ,దిశ చూపిస్తూ,యువతను తనలాగే ఎదగడానికి ప్రోత్సహించడం తన లక్ష్యమని ఆయన అన్నారు.అందుకే ఈ కొత్త కమిటీని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.ముఖ్య అతిథులుగా హాజరైన పంబల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, బండరాజు చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు గత 12 సంవత్సరాలుగా ఆయన అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నారని ప్రశంసించారు.పారిశ్రామికవాడలో, ఇస్నాపూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పడంలో బండరాజు కృషి ఎంతో గొప్పదని వారు అన్నారు. ఈ సందర్భంగా బండరాజుకు గౌరవ అధ్యక్ష పదవిని ఇవ్వడం చాలా సంతోషకరమని, ప్రస్తుతం ఎన్నుకోబడిన నూతన కమిటీ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, అంబేద్కర్ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని దుర్గ ప్రసాద్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో నూతన అంబేద్కర్ సంఘం ఉప అధ్యక్షులు దప్పు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దప్పు పవన్ కళ్యాణ్,క్యాషియర్ ఎర్రోళ్ల రవికుమార్ అంబేద్కర్ సంఘం పెద్దలు ఎర్రశివరాజ్,ఎర్ర కృష్ణ,బండశ్రీను,అంబేద్కర్ సంఘము యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ పాపన్న

### గోల్కొండ ఖిల్లాపై తెలంగాణ పౌరుషాని చాటిన ధీరుడు పాపన్న : నీలం మధు ముదిరాజ్




పీడిత ప్రజల పక్షాన నిలిచి దళిత, బహుజన వర్గాలకు అండగా నిలబడి బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం సర్దార్ పాపన్న జయంతి పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడిగా జన్మించి రాజుల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అని కొనియాడారు.జమీందార్లు, పెత్తందార్లు, జాగీర్‌దార్లు, భూస్వాములు, ధనిక వర్గాలకు వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగరేసి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తిని అలవర్చుకుని భవిష్యత్తులో మన హక్కుల సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా రుద్రారంలో శ్రీ పోచమ్మ దుర్గమ్మ మైసమ్మ బండ్ల బోనాల జాతర

## నిర్వహించిన తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, గ్రామ పెద్దలు. జాతర కమిటీ సభ్యులు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరువు నియోజకవర్గం పరిధిలోని రుద్రారం గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి గ్రామ పెద్దల జాతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రావణమాస అమ్మవారి బండ్ల బోనాల జాతరను అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు మరియు గ్రామ యువత ప్రజల సమక్షంలో నిర్వహించారు, ఈ అమ్మవారి బోనాల జాతరకు ముఖ్య అతిథిగా పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్చెరు సీఐ వినాయక రెడ్డి వివిధ నాయకులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి తీర్థ ప్రసాదాలు తీసుకుని గ్రామ ప్రజలకు శ్రావణ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ రుద్రారం గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి శ్రావణమాసంలో శ్రీ పోచమ్మ దుర్గమ్మ మైసమ్మ బండ బోనాల జాతర గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటాము, పోతురాజుల విన్యాసాలు,డప్పు వాయిద్యాలతో డీజే ఆటపాటలతో యువత నృత్యలు సాంప్రదాయ విధంగా చేసుకుంటూ ఎడ్ల బండిలో అమ్మవారి తొట్టెలను చేనేత నాయకుడు స్వయంగా తయారు చేసిన పట్టు చీరను ఊరేగింపుగా తీసుకెళ్తూ అమ్మవారికి సమర్పిస్తారు, గ్రామ ఆడపడుచులు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారికి బోనాల ను సమర్పించి కోరిన మొక్కులను తీర్చుకుంటారు, అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే అందరము బాగుండాలి అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని పూజలు నిర్వహించి గ్రామ పెద్దలు ప్రజల వివిధ గ్రామ మహిళలు నాయకులు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని అన్నారు

ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు హరిప్రసాద్ మన్నే రాజు, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య వార్డు సభ్యులు పావని శ్రీనివాస్,సందీప్ గౌడ్, మంజుల గోపాల్ నారాయణరెడ్డి, వంశీకృష్ణ, స్వప్న ప్రభు, సుమలత రాజు రెడ్డి, పెంటెస్, వైష్ణవి సతీష్ గౌడ్,

నాయికోటి శ్రీనివాస్, అనూష లక్ష్మారెడ్డి, మన్నె ప్రభు, మాజీ సర్పంచ్లు కురుమ వెంకన్న, నవ సుకుమారి బలరాం, గడ్డమీది రమేష్, రామ్ రెడ్డి ,శశికళ చంద్రశేఖర్, రామ్ చంద్ర గౌడ్, రెడ్డి,లక్ష్మయ్య, పలటి రవీందర్,చెరుకుపల్లి నర్సింహులు, పద్మశాలి సంఘం సభ్యులు వివిధ సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ మైనారిటీ నాయకులు సయ్యద్ జహాంగీర్ హుస్సేన్ పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్నా కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 18(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం సీనియర్ మైనారిటీ నాయకులు సయ్యద్ జహాంగీర్ హుస్సేన్ పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు లక్ష యాభైవేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 18( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆసిం బేగం, నునవత్ శంకర్ , నునవత్ లక్ష్మణ్ నాయక్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద లక్ష యాభైవేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..

అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## రుద్రారం బండ్ల బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### లక్ష రూపాయల విరాళం అందజేత

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : సంగారెడ్డి జిల్లా నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో నిర్వహించిన శ్రావణ మాసం శ్రీ పోచమ్మ దుర్గమ్మ మైసమ్మ బండ్ల బోనాల ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని, లక్ష రూపాయల విరాళం అందించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే బోనాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, సిఐ వినాయక్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజు, గ్రామ పెద్దలు పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి

### - ప్రజా జీవన రైతు పార్టీ డిమాండ్



నాచారం ఆగస్టు 18(వాయిస్ టుడే):స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలనీ తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుండి శోభన్బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం శాంతినగర్లో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ సంర్పంచ్లు లేక గత 2 సంవత్సరాల నుంచి పాలన పూర్తిగా కుంటుపడిందన్నారు. బీసిలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కాలయాపన చేయరాదన్నారు. బీసీ రిజర్వేషన్ అమలుపై సీఎం రేవంత్రెడ్డి తన నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై వేయడం సరైంది కాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనీ సూచించారు. అనంతరం అన్ని పార్టీలు ఆదే అనుసరించక తప్పని పరిస్థితి వస్తుందన్నారు. గతంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆసరా పెన్షన్ రూ.4 వేలకు పెంపు, కళ్యాణ లక్ష్మీ క్రింద తులం బంగారం, రైతులకు కొత్త రుణాలు తదితర హామీలను నెరవేర్చాలనీ కోరారు. రైతులకు, నిరుద్యోగులకు, కార్మికులకు, బలహీన వర్గాలకు తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ అండగా ఉంటుందనీ స్పష్టం చేశారు.

# బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ,ఈవో శశిధర్ గుప్తా

చివరి శ్రావణమాస సోమవారం సందర్భంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం లో పోటెత్తిన భక్తులు.

**ఆలయ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఈవో శశిధర్ గుప్తా, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అందంగా ముస్తాబైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : సంగారెడ్డి జిల్లా, బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ ప్రతాపరెడ్డి ఈవో శశిధర్ గుప్తా మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చివరి శ్రావణమాస సోమవారం సందర్భంగా ముస్తాబైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం , అనంతరం వారు మాట్లాడుతూ బొంతపల్లి లో ఉన్న సుమారు 1000 సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతనమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఆలయం భక్తులకు కొంగు బంగారమే వెలిసినాడు భక్తులు కోరిన కోరికలను తీరుస్తూ దినదిన అభివృద్ధి చెందుతూ ప్రతిరోజు పూజలు అందుకుంటున్న వీరభద్ర స్వామి , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ల నుండి భక్తులు వచ్చి భద్రకాళి అమ్మవారిని వీరభద్ర స్వామి దర్శించుకుంటారు,ఈరోజు శ్రావణమాస చివరి సోమవారం సందర్భంగా ఉదయం 4 గంటల నుండి బస్మాభిషేకం, పంచామృత అభిషేకం, లక్ష బిల్వార్చన,కుంకుమార్చన ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు పూలతో ప్రత్యేకంగా చూడముచ్చటగా అలంకరించడం జరిగింది , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హర హర మహాదేవ,హర హర మహాదేవ అనుకుంటూ వీరభద్రుడికి మరియు శివయ్యకు అభిషేకాలు చేశారు, ఆలయ కమిటీ తరపున సుమారు 2000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇక్కడికి వచ్చిన భక్తులకు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆశీర్వాదం అందరూ ఆయురారోగ్యాలతో మరియు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఈవో శశిధర్ గుప్తా, మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ఆలయ అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాదేవుని శివాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమని నిర్వహించిన టప్ప వీరేశ దంపతులు, వడ్డే అనిల్ కుమార్ దంపతులు

చివరి శ్రావణమాస సోమవారం సందర్భంగా శివాలయంలో పోటెత్తిన భక్తులు.

ఆలయ కమిటీ అధ్యక్షుడు రామకోటి, సెక్రటరీ కొమరగూడెం వెంకటేష్ ఆధ్వర్యంలో అందంగా ముస్తాబైన శివాలయం.

పఠాన్ చెరువు పట్టణం చైతన్య నగర్ కాలనీలో ఉన్న మహాదేవుని శివాలయంలో ఆలయ అధ్యక్షుడు రామకోటి మరియు సెక్రటరీ కొమరగూడెం వెంకటేష్ ఆధ్వర్యంలో చివరి శ్రావణమాస సోమవారం సందర్భంగా ముస్తాబైన శివాలయం, అనంతరం వారు మాట్లాడుతూ చైతన్య నగర్ లో ఉన్న అతి పురాతనమైన శివాలయం పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో శివాలయాన్ని పెద్దగా నిర్మించుకోవడం జరిగింది, భక్తులకు కొంగు బంగారమే వెలిసినాడు భక్తులు కోరిన కోరికలను తీరుస్తూ దినదిన అభివృద్ధి చెందుతూ ప్రతిరోజు పూజలు అందుకుంటున్న మహాశివుడు, ఈరోజు శ్రావణమాస చివరి సోమవారం సందర్భంగా ఉదయం 4 గంటల నుండి బస్మాభిషేకం, పంచామృత అభిషేకం, పూలతో చూడముచ్చటగా అలంకరించడం జరిగింది , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హర హర మహాదేవ,హర హర మహాదేవ అనుకుంటూ శివయ్యకు అభిషేకాలు చేశారు, ప్రతి సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తాము , టప్ప వీరేష్ దంపతులు,వడ్డే అనిల్ కుమార్ దంపతులు సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడెం మధుసూదన్ రెడ్డి విచ్చేసి స్వామివారి దర్శించుకుని భక్తులకు అన్న ప్రసాదను చేశారు, అన్నప్రసాద వితరణ చేసిన కుటుంబ సభ్యులకు ఇక్కడికి వచ్చిన భక్తులకు పరమశివుని ఆశీర్వాదం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహా దేవుని శివాలయం అధ్యక్షుడు రామ్ కోటి, సెక్రటరీ కొమర గూడెం వెంకటేష్, కోశాధికారి ప్రతాప్ కృష్ణ గౌడ్, ఆలయ అర్చకులు ఓంకార్ పంతులు, కేకే పంతులు, కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## రామంతాపూర్ బాధితులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు

**సీఎం మంత్రి దృష్టికి రామంతపూర్ సంఘటనను తీసుకెళ్లిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**

**బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లుగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రామంతాపూర్ లో కరెంట్ షాక్ ఘటనలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే మంత్రి శ్రీధర్ బాబు స్పందించి బాధిత కుటుంబాలను పరమేశ్వర్ రెడ్డి,బొంతు శ్రీదేవితో కలిసి పరామర్శించారు.ఈ మేరకు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఎక్స్రేషియా ప్రభుత్వం తరుపున నుంచి ప్రకటించారు. ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు మంత్రి ఆదేశించారు. ఇదే కాకుండా ప్రమాదానికి కారణమైన విద్యుత్ తీగలను తక్షణమే తొలగించాలని సంబంధిత విభాగాల అధికారులకు సూచించారు.

## రామంతాపూర్ బాదితులకు 50 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కార్పొరేటర్లు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగిన విద్యుత్ షాక్ గురి అయ్యి ఆరుగురు యువకులు మరణించడం చాలా బాధాకరమని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం అలసత్వం వల్ల జరిగిన ఈ సంఘటనకు ప్రభుత్వం బాధ్యత వహిస్తూ మృతుల కుటుంబాలకు 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని,కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాయపడిన వారికి ఉచిత వైద్య చికిత్స జరపాలని కోరుతూ, రామంతపూర్ ప్రజానికం అంతా డిమాండ్ చేస్తూ . రామంతపూర్ రేపు వాణిజ్య సంస్థల బందుకు పిలిపిస్తున్నామని కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన తదితరులు ఉన్నారు.



## ఎర్రగడ్డ డివిజన్లో అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ సిఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ 18 ఆగస్ట్ (వాయిస్ టుడే ): ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని నటరాజ్ నగర్ రోడ్ వైడెనింగ్ పనులు దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల రద్దీ పెరగడం వల్ల ప్రతిరోజూ ప్రజలు కష్టాలు పడుతున్నారు.ఈ నేపథ్యంలో కాలనీవాసులు రహమత్ నగర్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సిఎన్ రెడ్డి ను కలిసి తమ సమస్యను విన్నవించారు.స్థలాన్ని పరిశీలించిన అనంతరం సిఎన్ రెడ్డి మాట్లాడుతూ ఎనటరాజ్ నగర్ రోడ్ వైడెనింగ్ పనులు మంత్రుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తాను.ఈ ప్రక్రియలో తమ ఆస్తులు కోల్పోయిన వారికి తగిన కంపెన్సేషన్ (నష్ట పరిహారం) అందేలా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు..అలాగే విజేత మార్కెట్ నుండి కల్పతరు రోడ్డు పనులను మరియు ఆనంద్ నగర్, న్యూ ప్రేమ్ నగర్ చత్రపతి శివాజీ నగర్ కాలనీలలో స్థానికుల సమస్యలను తెలుసుకొని మంత్రుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పనులు ప్రారంభం అయ్యేలా చూస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రసిద్ధ.., డీజీఎం వాహబ్ ఈ ఈ.బద్రు ,ఏ ఈ సంతోష్ మరియు ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మోసిన్, కృష్ణ, ఆకాష్, సల్మాన్, మహేష్ యాదవ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ఓయూలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, ఆగస్టు 18 (వాయిస్ టుడే ప్రతినిధి): బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ బహుజనులందరు ఏకమై రాజకీయ అధికారాన్ని సాధించుకోవాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను కేంద్ర, రాష్ట్ర పాఠ్యాంశాలలో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను స్వామి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీకాంత్, రాజేష్, సంతోష్, మల్లేష్, సాయినాథ్, రమ్య, సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్....

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవం...



సికింద్రాబాద్, ఆగస్టు 18 (వాయిస్ టుడే ప్రతినిధి): బహుజన రాజ్య స్థాపన కోసం కృషి వీరుడు, బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, ఆయన పేరుపై జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలనీ మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం చిక్కడపల్లిలో తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బాలరాజ్ గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరై ముందుగా సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ట్యాంక్ బండ్ పైన పాపన్న విగ్రహ ప్రతిష్టకు భూమి పూజా చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగానే విగ్రహ ప్రతిష్ట జరుగుతుందన్నారు. మా ప్రభుత్వ హయాంలోనే విగ్రహ ప్రతిష్ట కొరకు జివోను తీసుకొచ్చామని కొన్ని అనివార్య కారణాల వల్ల విగ్రహాన్ని ఏర్పాటు చేయలేకపోయమన్నారు. బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి వి. హనుమంతరావు, బీసీ మేధావుల ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు, డాక్టర్ విశారదన్ మహారాజ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయ కుమార్ గౌడ్, అయిలి వెంకన్న గౌడ్. ఎస్.దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్, కిషోర్ గౌడ్, ఎంవి. రమణ. గడ్డ మీది విజయ కుమార్ గౌడ్, వి.నాగా భూషణం. బాలగొని వెంకటేష్ గౌడ్, నగేష్ గౌడ్ పాల్గొన్నారు.

## మాడభూషి శ్రీధర్‌కు రామానుజరావు పురస్కారం



నారాయణగూడ: ఆధునిక తెలంగాణ వైతాళికుల్లో ఒకరైన డా.దేవులపల్లి రామానుజరావు జ్ఞాపకార్థం నెలకొల్పిన సాహితీ పురస్కారాన్ని ఈ ఏడాది డా.మాడభూషి శ్రీధర్‌కు ప్రదానం చేయాలని తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్ణయించింది. రామానుజరావు జయంతి సందర్భంగా ఈ నెల 25న ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగే సభలో పురస్కారం అందజేయనున్నట్టు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జుర్రు చెన్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# దళితుడిపై మార్వాడిల దాడిని ఖండిస్తున్నాం

ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

ఆగస్టు 22న బంద్‌కు పిలుపు

గుజరాతీ, మార్వాడీలు వలస వచ్చి , తెలంగాణ సంప్రదాయాన్ని దెబ్బతీస్తున్నారు....



సికింద్రాబాద్, ఆగస్టు 18 (వాయిస్ టుడే ప్రతినిధి): మోండా మార్కెట్ లో దళితుడిపై మార్వాడిల దాడి పిరికి పందల చర్య అని దీనిని ఖండిస్తున్నామని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి అన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసీ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ మోండా మార్కెట్ లో రోడ్డుపై పార్కింగ్ విషయంలో ఎస్.కె జూలరి యజమాని, అతని అనుచరులు సాయికుమార్ పై దాడిని ఖండిస్తూ నిరసనగా తెలంగాణ వ్యాప్తంగా ఆగస్టు 22 న బంద్ కు పిలుపు నిస్తున్నామన్నారు. బందులో తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మార్వాడి, రాజస్థాన్ గుజరాతీలు తెలంగాణకు వలస వచ్చి జ్యువలరీ, హార్డ్వేర్, కిరాణా, ఎలక్ట్రిక్, స్వీట్, మొబైల్ షాప్ పారిశ్రామిక రంగంలో విస్తరించి తెలంగాణలో నాసిరకం వస్తువులు విక్రయిస్తూ కోట్లల్లో లాభాలు గడిస్తూ తెలంగాణ కుల వృత్తులను కనుమరుగయ్యేలా చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది నీళ్లు, నిధులు, నియమకాల కోసమని అలాంటి తెలంగాణను ఎక్కడినుండో వలస వచ్చిన రాజస్థాన్, గుజరాతీలు తెలంగాణ సంస్కృతిని అగౌరవ పరుస్తున్నారని మండిపడ్డారు. 60 సంవత్సరాలు ఆంధ్ర పెత్తం దారుల నుండి తెలంగాణ ను కాపాడుకుంటే ఇప్పుడు మార్వాడీలు తెలంగాణ దోచుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజలు మార్వాడి షాపుల్లో వస్తువులు కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. వెంటనే మార్వాడీలు తెలంగాణను విడిచిపెట్టి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దరువు రమేష్, రమేష్, రాజేందర్, శివాజీ, చరణ్, అరుణ్, కుమార్, జలంధర్, రాజు, శ్రీనివాస్, రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి లేని వ్యవసాయ కూలీలందరకి ఇందిరమ్మ అత్మీయ భరోసా అందించాలి

## దళిత, వ్యవసాయ, కార్మిక సంఘాలు

సికింద్రాబాద్, ఆగస్టు 18 ( వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్వసాయ కూలీలలందరికి భరోసా అమలు చేయాలని వివిధ దళిత,వ్వవసాయ, కార్మిక, రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్, తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం,టివివియు,డిబిఎస్యు, పియంసి సంఘాల అధ్వర్యంలో భూమిలేని వ్వసాయ కూలీలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరొసా పథకాన్ని అమలు చేయాలని రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతు భూమి లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందించ కుండా ప్రభుత్వం మీనవెషాలు లెక్కిస్తుందన్నారు. 2025 జనవరి 10 న రాష్ట్ర పంచాయతి రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ విడుదల చెసిన జిఒ 42 ప్రకారం భూమిలేని వ్వసా య కూలీ కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలను రెండు విడతలుగా చెల్లిస్తామని ప్రకటించారని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం లో 20 రోజులు పని చెసిన కూలీలకు చెల్లిస్తామని షరతు విధించిందన్నారు. ఈ మేరకు జనవరి లో గ్రామ సభలు పెట్టి 4.97,545 మంది భూమి లేని వ్యవసాయ కూలీలుగా పథకానికి అర్హులుగా గుర్తించగా మరో రెండు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. దాదాపు 7 లక్షల మంది కూలీలకు మొదటి విడతలో అందించాల్సి వుండగా జనవరిలో కేవలం 83,887 మంది కూలీలకు మొదటి విడత

రూ .6000 లు అందజెసి ప్రభుత్వం చెతులు




ఎత్తేసిందన్నారు . రెండవ విడత జూలై నెలలో చెల్లించాల్సి వుండగా అ ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రభుత్వం వివిధ పథకాలకు కోట్లు ఖర్చు చెస్తున్నా, కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరొసా అందించకుండా ఇందిరమ్మ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఆత్మను వంచన చెస్తు కూలీలకు అన్యాయం చేస్తుందన్నారు. రాజ్యాంగం అమలు లోకి వచ్చిన జనవరి 26 న అర్భాటాంగా పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం మాటల్లో రాజ్యం రక్షణ అంటూ చెతల్లో రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందన్నారు.తెలంగాణ వ్వసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో ఇందిరమ్మ అత్మీయ య భరోసా పథకానికి 1200 కొట్లను కేటాయించి కేవలం 50.33 కోట్ల ను మాత్రమే చెల్లించి చెతులు దులుపుకుందన్నారు. ప్రభుత్వ హామి ప్రకారం వ్వవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ అత్మీయ భరోసాను అందించాలని దశల వారిగా ఐక్య ఉద్యమం ఉద్యమం చెస్తామని తెలిపారు. పథకానికి మా పేరు గ్రామ సభలో ఎంపిక చేసినప్పటికీ మాకు ఆర్థిక సహయం అందించలేదని యాదగిరి భువనగిరి జిల్లా తుర్కపల్లి కి చెందిన భూమిలేని ఉపాధి హామి కూలీలు మంగ,కవిత లు ఆవెదన వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో పియం సి రాష్ట్రకన్వీనర్ ఎస్.శివలింగం, టివివియు రాష్ట్ర నాయకులు నర్సింహ్మా,డిబిఎస్ యు రాష్ట్ర నాయకులు రమేష్, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి.కొండల్,కన్నెగంటి రవి,డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు దుబాషి సంజివ్,దాసరి ఎగొండ స్వామి,రైతు సంఘం రాష్ట్ర నాయకులు శోభన్, వివిధ సంఘాల నాయకులు తుకారాం, బి.ప్రసాద్,పద్మ, శ్రీ నివాస్,మహేష్, జాన్ ,అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ధీరోదాత్తుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దా..

## మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, ఆగష్టు 18(వాయిస్ టుడే): తురిష్క్ ముష్కరులను మొఘల్ సేనని వణికించిన వీరుడు, తెలంగాణ దీరుడు స్వరాజ్యా కాంక్ష ప్రతి ఒక్కరిలో రగిలించి, హిందూ సమాజాన్ని పరిరక్షిస్తూ, మరో శివాజీ గా పేరుగాంచిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా మూసాపేట్ గౌడ సంఘం వారి ఆహ్వానం మేరకు స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ జనతా నగర్ లో ఉన్న వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పౌరుషాన్ని తెలంగాణ వీరత్వాన్ని మొగలాయులకు, కుతుబ్షాలకు పరిచయం చేసిన ధీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అన్నారు, ఈ నేపధ్యంలో నాటివారి అరాచక వ్యవహారాలను అంతమొందించాలనే నినాదంతో భువనగిరి ఖిల్లా పై మొదలుపెట్టి తన సామ్రాజ్య విస్తరణను స్థాపించుకుంటూ అనేకమంది హిందూ సమాజాన్ని జాగ్రత్త పరుస్తూ, ఒకరి కాళ్ళ కింద కాదు మనం ఉండాల్సింది మన దేశంలో మనంతట మనం బతకాలనే స్వరాజ్య స్థాపన కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి పాపన్న గౌడ్ అన్నారు, నాటి సమాజంలో వెనుకబడిన నిన్న వర్గాల ప్రజలు బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలపై తురుష్కులు చూపించిన అక్కసు అంతా ఇంతా కాదని వారిని అంతమొందించాలనే విధానాన్ని



ప్రజలందరి లోపలికి ఒక నినాదంగా తీసుకువెళ్లిన వ్యక్తి సర్దార్ పాపన్న గౌడ్ అన్నారు, హిందూ సామ్రాజ్యం సుభిక్షంగా ఉండాలంటూ హిందూ సామ్రాజ్య స్థాపనే ధ్యేయంగా తిరిగినటువంటి వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అయితే ఆ ఆశయాలను అందిపుచ్చుకున్నటువంటి వ్యక్తి సర్దార్ పాపన్న గౌడ్ అన్నారు, ఈ దేశం అవిటిది కాదు ఈ దేశంలో మహోన్నతమైన మేధావులు ఉన్నారు మా దేశాన్ని మేము రక్షించుకుంటాం మా రాజ్యాన్ని మేం నిర్మించుకుంటామనే నినాదాన్ని ప్రతిక్షణం ప్రజల లోపలికి తీసుకెళుతూ, నాటి ముష్కర నిజాం కుతుబ్షాల మొగలాయన వంశాలపై ఖడ్గమెత్తి వీరవచిత పోరాటం చేయాలంటూ ప్రజలను జాగ్రత్తపరచడమే కాకుండా తన సైన్యాన్ని పెంపొందించుకుంటూ పోరాటం చేసిన వ్యక్తిత్వానికి జోహార్లు అన్నారు, నాటి నిజాం మొగలాయుల అరాచకాల కారణంగా అనేకమంది హిందువులు ఊచకోతకు గురవుతున్న, హిందూ సోదరీమణులపై కరకశంగా వ్యవహరించిన తీరులను పేద బడుగు బలహీన వర్గాలపై చిన్న చూపులను అంతమొందించాలనే విధానమే నా నినాదమని చెప్పిన గొప్ప వ్యక్తి సర్దార్ పాపన్న గౌడ్ అన్నారు, నేటి యువకులకు నేటి సమాజానికి తెలంగాణ రాష్ట్రం ఉద్యమాల గడ్డని, ఈ రాష్ట్రంలో పుట్టినటువంటి అనేకమంది త్యాగమూర్తుల చరిత్రలను తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని గుర్తు చేశారు, గతం తెలిస్తేనే భవిష్యత్తు అర్థం అవుతుందని చరిత్ర తెలియని వాడు ఏనాటికైనా చరిత్రహీనుడిగా మిగిలే అవకాశం ఉంటుంది అని కాబట్టి మన కోసం అసువులు బాసిన ప్రతి ఒక్క భారతీయుడిని తెలంగాణ రాష్ట్రంలో స్వేచ్ఛ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన వీరుల చరిత్రలు తెలుపుల్సిన బాధ్యత ఉందన్నారు. కాబట్టి పాపన్న గౌడ్ గారి ఆశయ సాధన కోసం బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా పాటుపడాలని వారి అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చారు, ఒక కులానికి మాత్రమే నాయకుడు కాదని పాపన్న హిందూ సమాజానికి ఈ దేశ ప్రజలందరికీ నాయకుడనే విషయాన్ని మనమంతా గుర్తుగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల పెద్దలు మరియు బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, ఐలయ్య, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కార్యక్రమ నిర్వాహకులు శేఖర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరక పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి దిక్కార స్వరం - సర్దార్ సర్వాయి పాపన్న...

సికింద్రాబాద్, ఆగస్టు 18 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజ్యాధికారం గూర్చి సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజులలో ఏకంగా గోల్కొండ రాజ్యాన్ని ఏలిన సామాన్యుడు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని పలువురు ప్రముఖులు తెలియజేశారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ల సంయుక్త ఆధ్వర్యంలో భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం. వి రమణ, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న పూర్వపు వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో ధర్మన్నదొర సర్వమ్మలకు ఆగస్టు 18, 1650లో జన్మించాడని ,తాటి, ఈత చెట్లకు కల్లు గీయడం వారి వృత్తి. తాబేదారులు, జమీన్‌దారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడని అన్నారు. అయితే, పాపన్న కు వారసత్వ నాయకత్వం కాని, ధనం కాని, అధికారం కాని లేవు. గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యంతో మొగల్ సైన్యంపై దాడి చేసి, ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675లో తన




రాజ్యాన్ని స్థాపించాడు. 1678 వరకు ఆ గెరిల్లా సైన్యంతో దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడని . ఒక్కో మెట్టు ఎక్కుతూ, ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీన పర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడన్నారు. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించిందన్నారు. మొగల్ చక్రవర్తి ని గడ గడ లాడించిన బహుజన వీరుడు అని కొనియాడారు. బహుజన వీరుడుగా పోరాట యోధుడిగా, పన్నులకు వ్యతిరేకంగా 12 మంది సైన్యంతో పోరాటాన్ని ప్రారంభించి 12 వేల సైనిక శక్తిని పెంచిన పరిపాలన దక్షుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. పాపన్న చరిత్ర ను ప్రజలకు తెలియజేసేందుకు వారి పుట్టుక నుండి వీరుడు గా నేలకొరిగిన నాటి వరకు చరిత్రను దృశ్యీకరించి ప్రదర్శన గా పెట్టి సామాన్యులకు చేరువ జేయడం జరిగిందని, పల్లెల్లో పాపన్న జైత్రయాత్ర సభలు సమావేశాలు నిర్వహించి, పాపన్న జయంతి ని వర్ధంతి ని నిర్వహించాలన్న డిమాండ్ ను ప్రభుత్వాలు గుర్తించి నేడు పాపన్న విగ్రహం శంకుస్థాపన చేయడం సంఘం చేసిన పోరాటాల ఫలితమేనన్నారు. ఈ కార్యక్రమంలోకల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్వర్లు, గౌడ/వృత్తి సంఘాల అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాణి కేశ్వరి నగర్ అభివృద్ధికి చర్యలు

## ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్....

సికింద్రాబాద్, ఆగస్ట్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మాణి కేశ్వరి నగర్ లో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఏర్పాట్లు జరుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. సోమవారం సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ తో మాణికేశ్వరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డీ.బీ.సత్యనారాయణ, బీ.ఆర్.ఎస్. యువజన విభాగం అధ్యక్షులు ఆలకుంట హరి ల నేతృత్వంలో ప్రతినిధుల బృందం సమావేశమై, వివిధ స్థానిక సమస్యల పై వినతి పత్రాన్ని అందించారు. మాణికేశ్వరి నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని, ఏడు గుళ్ళ వద్ద కమ్యూనిటీ హాల్ ను అభివృద్ధి చేయాలని, స్ట్రీట్ నెంబరు 14 లో సివరేజ్ లైన్ ఏర్పాటు చేయాలనీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వారి వినతి పై వెంటనే చర్యలు తీసుకుంటామని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జీ.హెచ్,ఎం.సీ., జలమండలి అధికారులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి వెంటనే సానుకూలంగా స్పందించాలని ఆదేశించారు.




# హమాలీ బస్తీలో ఇళ్ళ కేటాయింపులు పూర్తి చేయాలి...

## అధికారులకు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశం

సికింద్రాబాద్, ఆగస్ట్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో హమాలీ బస్తీ లో సుదీర్ఘ కాలంగా చేపట్టని లబ్దిదారుల ఇళ్ళ కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి పేదలకు న్యాయం చేకూర్చాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులకు సూచించారు. హమాలీ బస్తీ ఇళ్ళ లబ్దిదారులు సోమవారం సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. కార్యాలయంలో పద్మారావు గౌడ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ స్థానికుల సమ్మతితో రూపొందించిన 52 మంది అర్హులైన లబ్దిదారుల జాబితాను తాము గతంలోనే అందించామని తెలిపారు. వెంటనే అధికారులు పేదలకు న్యాయం చేకూర్చాలని సూచించారు. సికింద్రాబాద్ ఆర్.డీ.ఓ., ముషీరాబాద్ తాసిల్దార్ లను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా టెలిఫోన్ ద్వారా సంప్రదించి, పక్షం రోజుల్లో సమస్యను పరిష్కరించాలని సూచించారు.

### కార్పొరేటర్ సునీతకు పద్మరావు గౌడ్ సత్కారం.

సేవా రంగంలో అంతర్జాతీయ సంస్థ ద్వారా డాక్టరేట్ సాధించిన మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీతను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అభినందించి, ఘనంగా సత్కరించారు. సోమవారం సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ కార్పొరేటర్ సునీతకు తగిన గుర్తింపు లభించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. పలువురు బీ.ఆర్.ఎస్. నేతలు పాల్గొన్నారు.



# తెలంగాణ ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

## తెలంగాణలో పుట్టడం గర్వకారణం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు

కూకట్‌పల్లి, ఆగష్టు 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు గోల్కొండ మహరాజ్ శ్రీ సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు కూకట్ పల్లి తూర్పు కమాన్ వద్ద గల వారి విగ్రహానికి పూలమాల వేసి వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు, ముసలి బాలరాజ్, వినయ్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, సత్తిగౌడ్ స్వరూప గౌడ్, రమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 19 ఆగష్టు 2025

# యదేచ్ఛగా 103 ప్రభుత్వ భూమిలో కబ్జాలు..!

### ఆక్రమణదారులపై ఎందుకంత ప్రేమ?

### ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులది కాదా?

### ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వెనుక మతలబు ఏంటి?

వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 18 మేడిపల్లి : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలంలోని మేడిపల్లి సర్వేనెంబర్ 103 లో ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలబు ఏమై ఉంటుందోనని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమార్కులపై రెవెన్యూ అధికారులు చూపెడుతున్న ప్రేమ, అనురాగాలపై విసుగు చెందుతున్నారు. ఇక్కడి ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమార్కులు మాకు ఎవరు అడ్డు లేరు, మాకు అదుపు లేదు, అనే విధంగా యదేచ్ఛగా అక్రమ ఇండ్లను నిర్మిస్తున్నా అధికారులు వాటిని ఎందుకు తొలగించడం లేదు అని నిలదీస్తున్నారు. గతంలో ఈ అక్రమ నిర్మాణాలపై పలు పత్రికల్లో వార్తా కథనాలు వచ్చినప్పటికీ స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ భూములను కాపాడాలని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా రెవెన్యూ అధికారుల తీరు మారకపోవడంతో ఇక సర్కారు భూములను కాపాడే నాథుడే లేకుండా పోయాడా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక మండల పరిధిలో ఏ అధికారులకు చెప్పుకుందామన్న వినేవారు లేకుండా పోయినట్లు వాదనలు కొనసాగుతున్నాయి. దొంగపట్టాలతో కోట్లాది రూపాయల విలువైన భూములు కొల్లగొడుతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మేడిపల్లి మండలం తహసిల్దార్ మాత్రం ఈ అక్రమ నిర్మాణం కూల్చివేస్తామని మాటలు చెబుతున్నారు తప్ప, చేష్టల్లో తమ వ్యక్తిత్వాన్ని చాటుకోలేకపోతున్నారు. మరి తాసిల్దార్ భూ అక్రమార్కులపై ఎందుకంత ప్రేమ వెలబుచ్చుతున్నారో అని మేడిపల్లి ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇకనైనా తాసిల్దార్ మేల్కొని తన డ్యూటీని సక్రమంగా నిర్వర్తించి సర్వే నెంబర్ 103 లో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని వెంటనే తొలగించి కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములను కాపాడలని పలువురు కోరుతున్నారు. చర్యలు తీసుకోలేని ఎడల సర్వేనెంబర్ 103 ప్రభుత్వ భూమిలో తమకు కూడా ఇల్లు కట్టుకునే వెసులుబాటు ఇవ్వాలని స్థానికులు మేడిపల్లి తహసిల్దార్ ని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ భూ అక్రమణ దారులపై తహసిల్దార్ చర్యలు తీసుకుంటారో లేదో మరీ వేచి చూడాలి.





## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### మూసాపేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్

కూకట్‌పల్లి, ఆగష్టు 18(వాయిస్ టుడే) శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మూసాపేటలోని జనతా నగర్ లో సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు మూసాపేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు పండల సతీష్ గౌడ్, కోడిచెర్ల మహేందర్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పంటయ్య, పీసీసీ ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూము వినయ్ కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, మూసాపేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 12 మంది సైన్యంతో రూ.12,000 మంది సైన్యం పెంచుకుని ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూపించిన వీరుడని గోల్కొండ కి రాజయి 350 ఏళ్ల క్రితమే బహుజనులకు రాజ్యాధికారం అందించిన గొప్ప నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి..సుభాష్ గౌడ్, గూడెపు నాగరాజు, సునీల్ కుమార్ యాదవ్, ఐలయ్య యాదవ్, సరూప గౌడ్, సరూప ముదిరాజ్,మూసాపేట్ గౌడ సంఘం నాయకులు, రమేష్ గౌడ్, శంకర్ గౌడ్ , బిక్షపతి గౌడ్ , స్వామి గౌడ్ వెంకటేష్ గౌడ్, రాజు గౌడ్, అంతయ్య గౌడ్ ,శివరాజ్ గౌడ్ ,గణేష్ గౌడ్, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తిని పూలమాలవేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిన్ననాటి నుండి క్రమశిక్షణ కాంగ్రెస్ కార్యకర్తగా ఎన్ ఎస్ యు ఐ లో పనిచేస్తూ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా ఎన్నికై విద్యార్థుల సమస్యల పట్ల యువకుల సమస్యల పట్ల గత టిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాడి అనేకమైన అక్రమ కేసులు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టినప్పటికీ కూడా అధర్య పడకుండా కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికలలో విజయం కోసం అహర్నిశలు కృషి చేసి చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో సహృదయంతో కలిసి మెలిసి ఉండే నాయకుడు అవేస్ చిస్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతున్న ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగళ్ళపల్లి రవికుమార్, పడిగెల ప్రదీప్ నర్సింహ మజార్ కొండల్ రెడ్డి కృష్ణారెడ్డి చిక్కకుల వెంకటేష్ తోటకొరి వెంకటేష్. అజర్. రమేష్. ఇలయాజ్. కొల్లారి రాజు మంగ ప్రవీణ్ పిట్టల బాలరాజ్ సలావుద్దీన్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు విధులు కేటాయించాలి

### మాజీ బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 18: తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి కోరారు. సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా కూడా ఇప్పటివరకు కూడా గ్రామపంచాయతీలకు రూపాయి నిధులు ఇవ్వలేదనీ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వము నిధులు ఇవ్వక గ్రామపంచాయతీలు నిర్వీర్యమై గ్రామాలలో విపరీతమైన గడ్డితో పారిశుధ్యం, లోపించి,దోమలు ఎక్కువై ప్రజలు అనారోగ్యం పాలవుతున్న పట్టించుకోకుండా రూపాయి నిధులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ, అభివృద్ధి జరగకుండా ఈ ప్రభుత్వం అడ్డుకుంటుందని, త్వరగా గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధి సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన - ప్రజాల వద్దకే పాలనలో భాగంగా నేరుగా లబ్ధిదారుల ఇంటికే CMRF చెక్కులు

### కాంగ్రెస్ నాయకులు నాగుల వంశీ గౌడ్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 18: లిచొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశానుసరం బోయినపల్లి మండలం కోదురుపాక గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులు పందుల స్వప్న కు నలభై ఆరు వేల రూపాయల (46000) చెక్కును నాగుల వంశీ గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి అందజేశారు ఈ సందర్భంగా నాగుల వంశీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలనలో భాగంగా నేరుగా లబ్ధిదారులకే అందజేయడం జరుగుతుందని అన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలి

### మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్

వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 18: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375 వ జయంతి వేడుకలను మండల గౌడ సంఘం నాయకులతోపాటు పలువురు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.అనంతరం మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఆనాటి పాలకుల అరాచకాలను అ ణిచి వేసేందుకు పుట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వా యి పాపన్నగౌడ్ అని అన్నారు .ఆయన ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటు పడ్డారన్నారు. అన్ని వర్గాల వారు రాజ్యాధికారంలో భాగ స్వామ్యం కావాలని, ప్రజాస్వామిక స్ఫూర్తితో పోరాడడం గొప్ప విషయమని కొనియాడారు. బహుజనలందరూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాబోయే ఎన్నికల్లో సైతం సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగుల సాంబయ్య గౌడ్. బాలగోని గోపాల్ గౌడ్. కొండా కనకయ్య గౌడ్. బుర్ర గోపాల్ గౌడ్. మెరుపుల గంగాధర్ గౌడ్. నల్లగొండ వేణుగోపాల్ గౌడ్ ,బండారి మహేందర్ గౌడ్. పులి లక్ష్మణ్ గౌడ్. మెరుపుల అంజయ్య గౌడ్,ఎల్లయ్య గౌడ్. గడ్డం రాజుగౌడ్. బొంగాని దుర్గయ్య గౌడ్.బుర్ర శ్రీనివాస్ గౌడ్. బాలగోని ప్రశాంత్ గౌడ్. రాజు గౌడ్. రాహుల్ గౌడ్. బొజ్జ లచ్చయ్య. కన్నం సాగర్. పెగ్గర్ల శేఖర్. గంగిపల్లి ముని.తదితరులు ఉన్నారు



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసిన తుడి లచ్చన్న

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 18: కరీంనగర్ జిల్లా చొప్పదండి కి చెందిన తుడి లచ్చన్న ముదిరాజ్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాద పూర్వకంగా కలిసిన చొప్పదండి బిసి నాయకులు అనంతరం బిసి జె.ఏ సి ఉద్యమానికి సంపూర్ణ మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడతూ చొప్పదండి ప్రజలు అంతా ఏకమై వారి హక్కుల సాధనకై పోరాడుతూ,అదే విధంగా బిసి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

## తడగొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో.. సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 18: తడగొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన విప్లవకారుడు పాపన్న గౌడ్ అని ఆయన జయంతి వర్ధంతిలను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం గర్వకారణం అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం రమేష్ ,మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ , సంఘం అధ్యక్షులు నాగుల ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు నేరెళ్ల అనిల్ కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఉయ్యాల తిరుపతి గౌడ్, కోశాధికారి ఉయ్యాల బాలాజీ గౌడ్, కార్యదర్శి లక్ష్మీపతి గౌడ్, బండారి మహేందర్ గౌడ్,ఉయ్యాల పరిషరామ్ గౌడ్, బత్తిని మల్లయ్య గౌడ్, జాగిరి పరుశరామ్ గౌడ్, చింతల కోటి పరుశురామ్ గౌడ్, ఉయ్యాల శేఖర్ గౌడ్, చింతలకోటి (చిన్న) పరుశరామ్ గౌడ్ ,ఉయ్యాల బాలరాజు గౌడ్ ,వంగ తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు.. 7 మంది అరెస్ట్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 18: పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకొని అరెస్టు చేసినట్లు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బోయినపల్లి మండల పరిధిలోని మనువాడ గ్రామం లో కొంతమంది ఒక ఇంట్లో డబ్బులు పందెం పెట్టుకుని రహస్యంగా పేకాట ఆడుతున్నారు అనే పక్కా సమాచారం మేరకు ఆధివారం రోజున రాత్రి సమయంలో పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న 07 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 1360/- రూపాయల నగదు,08 మొబైల్ ఫోన్స్,రెండు ద్విచక్ర వాహనలు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేయడం జరిగిందని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు . ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.... సులభ సంపాదనకు అలవాటుపడి కొంతమంది ఈ విధంగా చెడు వ్యసనాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతు ఆభరణాలు, వాహనాలను తాకట్టు పెడుతూ కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నా,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిత్యం పోలీస్ ల ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిరహిస్తామని ఎవరైన, గ్యాంబ్లింగ్, బెట్టింగులకు కానీ, పేకాట వంటి జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. మీ ప్రాంతంలో ఇటువంటివి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నవి తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ వారికి లేదా డయల్100 కి సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.



## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 18 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం దేశాయిపల్లిలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 37వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు మాడిశెట్టి గంగయ్య, మాజీ సర్పంచ్ మాడిశెట్టి జనార్ధన్, బత్తిని హరీష్ గౌడ్,కొంకటి దిలీప్, కట్కూరి సుధాకర్, బూరుగు మోహన్ , బత్తిని అనిల్ ,కట్కూరి ఆంజనేయులు, కుర్మా రవి, మనోహర్ , ఎం ముత్తయ్య , పొన్నాల మల్లేశం తదితరులు ఉన్నారు

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

**భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం.**

**లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం.**

**బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం.**

**పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం.**

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 18: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.

ఈ శ్రావణ మాసం, 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యాగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది.

గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.

భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. సోమవారం అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు.

జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు.

ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ ఎస్ జి ఎస్) సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు.

రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్ల వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ, మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మొవ్వ విజయ్ బాబు, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్నకు ఘనంగా నివాళులు

మిర్యాలగూడ ఆగస్టు 18 (వాయిస్ టుడే): మిర్యాలగూడ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద శ్రీనివాస్ గౌడ్, గుండు శ్రీరాములు గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆహ్వానితులుగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ లు మాట్లాడుతూ అన్ని సామాజిక సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితమే దోపిడి వర్గాలను అణిచివేసి ఎదిరించి రాజ్యాన్ని స్థాపించారు అలాంటి మహానుభావులు అన్ని కులాలకు సంబంధించిన విగ్రహాలకు మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ పక్కన మహాత్మ జ్యోతిబా పూలే బీసీ భవనం లో జయంతి వర్ధంతి కార్యక్రమాలు జరుపుతూ, అన్ని కులాలకు సంబంధించిన చరిత్ర గల మహానుభావుల వారి కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ పాల్గొంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దైద సత్యం ఈశ్వరాచారి, మహేష్ గౌడ్, తోట వెంకటేశ్వర్లు, సామాజికవేత్త డాక్టర్ రాజు, బాసాని గిరి, అమరారపు తిరుమలేష్ దుర్గయ్య , రవి నాయక్, బడుగు బలహీన వర్గాల నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, తదితరులు ఘనంగా నివాళులర్పించారు..

## గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు**

**మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 18: జిల్లాలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal.tspolice.gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే.

ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. మండపాల కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.

మండపాల్లో శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం. మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100 నంబర్ను సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సూచించారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

జమ్మికుంట ఆగస్టు 18 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని హుజురాబాద్ రోడ్డులో గల మడిపల్లి కూడలి వద్ద ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను గౌడ జనహకుల పోరాట సమితి (మోకు దెబ్బ)జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ సుదగాని రామకృష్ణ గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, మాజీ కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, దేశిని సదానందం, శ్రీపతి నరేష్ గౌడ్, పొనగంటి సారంగం, బొంగోని వీరన్న, పూదరి రేణుక శివకుమార్, సుంకరి రమేష్ లు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం మూడున్నర శతాబ్దాల క్రితమే సబ్బండ వర్గాలను ఏకం చేసి మొగలాయిలను గడగడలాడించిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, కిలాసాపూర్ కోటను నిర్మించి మొగళ్లపై పోరాటం చేసి విజయం సాధించి గోల్కొండ కోటను బహుజన చక్రవర్తి గడీలను బద్దలు కొట్టి పెత్తందారును పరిగెందించిన ధీరుడు మొగల్ రాజుల గుండెల్లో నిద్రించిన యోధుడు, సంఘటిత శక్తితో గోల్కొండ కోటను జయించి హిందూ పరిరక్షణకై తెలంగాణ శివాజీ అయిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. గౌడ జాతి ఉనికిని చాటుకునేలా పాపన్న గౌడ్ ఆశయాల సాధనకై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి మూకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆరేళ్ల మల్ల గౌడ్, శ్రీపతి కృష్ణ గౌడ్, ముక్కెర విజయ్ గౌడ్, నాగపురి ప్రభాకర్ గౌడ్, నాగపురి రమేష్ గౌడ్, కొమురయ్య గౌడ్, మరియు అధిక సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.



## చేల్పూర్ పి హెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

హుజురాబాద్ ఆగస్టు 18 (వాయిస్ టుడే): హుజురాబాద్ మండల పరిధిలోని చేలుపూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ సోమవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి హెచ్ సి లోని రికార్డులను తనిఖీ చేసి రోజువారి వచ్చే రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను గురించి పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉండాలని సూచించారు. ఆయన వెంట హుజురాబాద్ డిప్యూటీ డిహెచ్ఎంఓ డాక్టర్ చందు, పి హెచ్ సి డాక్టర్ మధు, హెచ్ ఈవో విజయేందర్ రెడ్డి మరియు హెల్త్ అసిస్టెంట్ సత్యం పలువురు సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

**హాజరైన జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్**

**పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది సిఐ రామకృష్ణ గౌడ్**

జమ్మికుంట ఆగస్టు 18 (వాయిస్ టుడే): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ హాజరుకాగా పాఠశాల ప్రాంగణంలో పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను నాటారు, అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని పేర్కొన్నారు. పాపన్న స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని ఆయన తెలిపారు. సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న భూస్వాములు, దొరలు గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే ఒక రాజ్యాన్ని స్థాపించి 12000 సైన్యంతో మొగల్ సామ్రాజ్యం పై పోరాడి గోల్కొండ కోటను ఏలిన దీరుడుగా చరిత్రకెక్కిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు, పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గండి రంజిత్ కుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దెబ్బేట రవీందర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు బలరాం, కుమారి, స్పందన విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి నరసయ్య

మిర్యాలగూడ ఆగస్టు 18( వాయిస్ టుడే ) తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడుగా తాళ్లపల్లి నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పూర్తి కమిటీల ప్రకారం వర్కింగ్ ప్రెసిడెంట్ గా లింగంపల్లి చిరంజీవి, ఉపాధ్యక్షుడు నీలం అంజిబాబు, దేశి రామ్, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులుగా పసుపులేటి శ్రీనివాసరావు, పోగుల యాదయ్య, కోశాధికారులుగా మరి ఆనంద్, పులి శ్రీనివాస్ మాధవరెడ్డి, విజయకుమార్ రామావత్ కోటేశ్వరరావు, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీ రియాల్టర్ అసోసియేషన్ తాళ్ల పల్లి అధ్యక్షుడు నరసయ్య మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ చేస్తున్న మీడియేటర్ లందరూ ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తెలియజేసినట్లయితే సమస్యను వెంటనే యూనియన్ ద్వారా పరిష్కరిస్తామని అదేవిధంగా యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం, కల్పిస్తున్నట్లు వారు తెలిపారు, ప్రతి ఒక్క మీడియేటర్ మిత్రులందరికీ సహాయ సహకారాలు అందించాలని కోరారు.జిల్లా నాయకులు యుగేందర్ దసరాజు జయరాజు డీవీకే సుబ్బారావు సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో ఘనంగా వనబోజనాల పండగ

నాగార్జునసాగర్ ఆగస్టు:18 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జున సాగర్ హిల్ కాలనీలోని ఆరో వార్డుకు చెందిన ప్రజలు సోమవారము, శ్రావణ మాసం, వనభోజనాల, పండుగను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో,మహిళలు, అమ్మవారికి,బోనాలు సమర్పించి, డప్పు వాయిద్యాలతో, అమ్మవారికి మొక్కులు, తీర్చుకున్నారు, సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, అందరూ కూడా అష్ట ఐశ్వర్య ఆరోగ్య సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో, నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, చిన్న గురవయ్య, ముసలయ్య, కనకయ్య, ప్రసాదు, నరేష్, నాగార్జున, నాగరాజు, ఏడుకొండలు,ముత్తయ్య,యాకోబు, సైదులు, విష్ణు, మురళి, మహిళలు,తదితరులు పాల్గొని పండగ ఘనంగా నిర్వహించారు,



## ఫ్రీడమ్ ఫైటర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### బోడుప్పల్లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు.

### ఉత్సవాలలో పాల్గొని నివాళులర్పించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్.

వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 18 బోడుప్పల్ : తెలంగాణ పోరాట యోధుడు, బహుజనుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో పాపన్న చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి,మాజీ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, "సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించిన పాపన్న, మొఘల్ చక్రవర్తులు, జాగీర్దార్ల నిరంకుశ పాలనను ఎదిరించిన అసామాన్యుడు" అని కొనియాడారు.స్థానిక నాయకులు, వివిధ శ్రేణుల నాయకులు పాల్గొని ఈ సందర్భంగా పాపన్న గౌడ్ కు ఘనమైన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త,మాజీ కార్పొరేటర్లు దానగళ్ల యాదగిరి,సుమన్ నాయక్,చీరాల నర్సింహా, శ్రీధర్ గౌడ్ మరియు నత్తి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల... ఆగస్టు 18(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మండలం చెందిప్ప గ్రామంలో11వ శతాబ్దం గల శ్రీ మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శ్రావణమాసము చివరి సోమవారం, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారికి అభిషేకాలు చేసి దర్శించుకున్నారు. కాలభైరవుడి వద్ద గల కోరిన కోర్కెలు తీర్చే రాయి వద్ద భక్తులు క్యూ లైన్ లో ఉన్నారు. ఆలయ అర్చకులు సాయి శివ, వీరేష్, ప్రమోద్ భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# రోడ్డు వేశారు బాధ్యత మరిచారు.. నాది అంటున్న ఓ ప్రైవేటు వ్యక్తి

## నిర్లక్ష్యం ఎవరిది అధికారులదా? ప్రైవేట్ వ్యక్తులద?



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 19 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో 17వ వార్డులో గత ఆరు నెలల క్రితం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆపోజిట్ గల్లీలో ఆర్ అండ్ బి శాఖ వారు రోడ్డు నిర్మాణం చేశారు కానీ ఆరు నెలల తర్వాత ఓ ప్రైవేటు వ్యక్తి వచ్చి సిసి రోడ్ వేసిన స్థలం నాది అని ఆ సీసీ రోడ్డుపై గేటును ఏర్పాటు చేసుకున్నాడు అయితే అంతకుముందు గత 13 సంవత్సరాల క్రితం పూదరి మహేందర్ అనే వ్యక్తి తన పూర్వీకులు ఇచ్చిన స్థలంలో ఇంటినిర్మానం చేసుకున్నాడు చేసుకునే క్రమంలో గ్రామ పంచాయతీ నుంచి పర్మిషన్ తీసుకొని ఇంటి నిర్మించుకున్నాడు ఆ తర్వాత ఇంటి టాక్స్ క్రమం తప్పకుండా కడుతున్నాడు ఇంటికి సంబంధించిన అన్ని రకాల టాక్సు కడుతున్నాడు అయితే తన ఇంటి ముందున్న రోడ్డులో సిసి రోడ్ వేసిన ఆర్నెల్ల తర్వాత ఓ ప్రైవేట్ వ్యక్తి వచ్చి ఈ స్థలం నాది అని అతనితో గొడవ పడుతున్నాడు మరి ఈ స్థలం ఎవరిది ప్రభుత్వ అధికారులు స్థలం ఎవరిది అని సిసి రోడ్ పోశారు ప్రభుత్వాధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టేటప్పుడు ప్రభుత్వ స్థలంలో మాత్రమే ప్రజలు నడిచే బాటను ఎంచుకొని రోడ్డు నిర్మాణం చేపడతారు మరి ప్రభుత్వ అధికారులు అన్నీ ఎంక్వయిరీలు చేసిన తర్వాతేనే రోడ్ నిర్మాణం చేపట్టారా లేక తూతూ మంత్రంగా చేశారా మరి ఇప్పుడు ఇది వర్గాలు గొడవ పడుతున్నాయి దీనికి కారణం ఎవరు ?ఈ విషయమై పురపాలక సంఘం ఏఈ మహేష్ కి ఫోన్ చేయగా నేనే పర్మిషన్ ఇచ్చానని అధికారి చెప్తున్నాడు మరి రోడ్డుపై గేటు వేసేందుకు పర్మిషన్ ఎలా ఇచ్చాడు అధికారి ఎందుకలా చెప్తున్నాడు అసలు ఏం జరుగుతుంది అధికారులు సక్రమంగా పనిచేస్తున్నారా అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది ప్రజలు తమ బాధలు చెప్పుకోవడానికి అధికారులకు ఫోన్ చేస్తే దురుసుగా సమాధానం చెబుతున్నా ఏ ఈ మహేష్ పై పురపాలక సంఘం అధికారులు చర్యలు తీసుకుంటారా మరి ఇరు వర్గాలు గొడవ పెట్టుకుని ఈ సమస్య పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళింది అక్కడ కూడా సమస్య పరిష్కారం ఓ కొలిక్కి రాలేదు. మరి అధికారులు ఈ సమస్యకు ఏ పరిష్కారం చూపెడతారు ఇందులో ఉన్న రాజకీయ నాయకులు ఎవరు మరి వీరిద్దరిని గొడవలు పెట్టుకుని కొట్టుకునే దాకా వెళ్ళమని అధికారులు ప్రోత్సహిస్తూ ఆనందాన్ని పొందుతున్నారా అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది కనీసం పురపాలక సంఘ కమిషనర్ అయిన రోడ్డుపై గేటు ఎలా నిర్మిస్తారని అడగడం లేదు ఈతంగమంతా గత రెండు నెలలుగా సాగుతున్న అధికారులు కూడా పట్టించుకున్న పాపాన పోవడం లేదు మరి ప్రభుత్వ సీసీ రోడ్డుపై గేటు నిర్మించే హక్కు రాజ్యాంగంలో ఉందా అసలు ప్రభుత్వ భూమి మాది మాది అని అనే సంస్కృతి భారత రాజ్యాంగం ప్రజల కల్పించిందా అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది అసలు అధికారులు కూడా ఒక వర్గానికి సపోర్ట్ గా మాట్లాడుతున్నారని హుస్నాబాద్ ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ యొక్క సమస్య ఒక హుస్నాబాద్ పట్టణంలోని అన్ని వార్డులలో ఏదో ఒక సమస్య తలెత్తుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు మరి ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని ఈ ఒక సమస్యను పరిష్కరించి ఇరువర్గాలు కొట్టుకోకుండా గొడవ పెట్టుకోకుండా వారి సమస్యకు తగు పరిష్కారం చూపెడతారని ఆశిద్దాం



## ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

చేవెళ్ల...ఆగస్టు18(వాయిస్ టుడే) అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు చేవెళ్ల అంగన్వాడి ప్రాజెక్ట్ టీచర్లు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.... ఐసిడిఎస్ ను రక్షించాలని పేద ప్రజలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని,ప్రీ ప్రైమరీ స్కూళ్ల లో విద్యాబోధన బాధ్యతను, అంగన్వాడి టీచర్లకు అప్పగించాలి. విద్యా వాలంటీర్లకు కేటాయించిన, వేతనం అదనంగా అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు ఇవ్వాలి, ఆరు సంవత్సరాల పిల్లలు ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ చేసుకోకుండా నిబంధన అమలు చేయాలి.ఐసిడిఎస్ కు సంబంధంలేని బి ఎల్ ఓ డ్యూటీ, ఇతర పనులు అంగన్వాడి టీచర్లతో చేయించరాదని, ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి జిల్లా కమిటీ సభ్యురాలు ఉమారాణి,స్వప్న, ప్రవీణ, సుజాత సెక్టార్ లీడర్స్, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-18 వాయిస్ టుడే: సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్య క్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు బిరుదు కృష్ణ,మహమ్మద్ రఫీక్, రజక శ్రేణులు నిట్టూరి శ్రీనివాస్, రాజేశం హాజరై, పాపన్న చిత్రపటానికి గౌడ సంఘ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పాపన్న జయంతి అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంతటి లచ్చయ్య గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కేక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, బాలసాని కరుణాకర్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, అనపురం శ్రీనివాస్ గౌడ్, మంద శివ గౌడ్, కొయ్యడ వెంకటేష్ గౌడ్, అంతటి శ్రీనివాస్ గౌడ్, వీరయ్య గౌడ్, పంతంగి శ్రీనివాస్ గౌడ్, పొన్న మధుకర్ గౌడ్, రమేష్ , లతో పాటు గౌడ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## వాసనతో సహవాసం మోరి అస్తవ్యస్తం...

### ఈగలు దోమలతో నిత్య నరకం పట్టించుకోని మున్సిపల్ కమిషనర్



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 19 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక నెహ్రూ చౌరస్తాలో మోరి అస్తవ్యస్తంగా తయారైంది వాసనతో సహవాసం చేస్తున్నారు. పట్టణవాసులు విలేకరులతో మాట్లాడుతూ. మున్సిపల్ కమిషనర్ కు ఎన్నిసార్లు చెప్పినా కూడా చేస్తాం చేస్తాం అని మాటలే తప్ప చేసేదేమీ లేకుండా పోయింది అన్నారు. నెహ్రూ మల్లె చెట్టు రోజు రద్దీగా ఉండే ప్రదేశం ఆమోరి వాసనతో ఇటు అటు కు పక్కనున్న ఇళ్లలోకి దోమలు విపరీతంగా వస్తున్నాయి అని తెలిపారు.వాసన భరించలేక ముక్కు మూసుకొని పోయే పరిస్థితి ఏర్పడింది అని తెలిపారు.అసలే వర్షాకాలం విపరీతమైన దోమలు డెంగ్యూ మలేరియా అంటూ జాగ్రత్తగా ఉండాలి అంటున్న మున్సిపల్ అధికారులు ఈ మోరి నీ ఎందుకు పట్టించుకోవడం లేదొ అని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు హుస్నాబాద్ లోని పరిసర ప్రాంతాల్లో క్లీన్ అండ్ గ్రీన్ ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం అంటూ పేపర్లకు ఫోటోలు వేసుకుంటున్నారుఅన్నారు. మరి నెహ్రూ చౌరస్తాలో ఇంత దుర్వాసన వచ్చిన ఇక్కడ ఇదేమి పట్టవా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డు ప్రజలు. రోగాల బారిన పడకుండా ఉండాలి అని రోజు ఉదయం రద్దీ లేని ప్రదేశంలో ఊడుస్తున్నారు అని క్లీన్ అండ్ గ్రీన్ అని చెప్పుకుంటున్నారే తప్ప. ఈ మోరి వ్యవస్థను పట్టించుకోవడంలేదు అని తెలిపారు.గత మూడు నెలలు మున్సిపల్ కమిషనర్ కు ఎన్నిసార్లు చెప్పినా చేస్తాం చేస్తాం అని మాటలే తప్ప చేసేదేమీ లేక పోతున్నారని తెలిపారు. మోరీని పట్టించుకోకపోతే ప్రజలు రోగాల బారిన పడే ఆస్కారం ఉంది. కాబట్టి ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ పట్టించుకోని వార్డ్ ప్రజలకు రోగాల బారిన పడకముందే తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 19 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా పట్టణంలో ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి ఉత్సవాలు బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ మహావీరుడి చిత్రానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ తెలంగాణాలో మ్మొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 %-%12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు. ఆ మహావీరుడిని స్ఫూర్తిగా తీసుకొని, బహుజనులు అంత ఐక్యం కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, లకవత్ శారద, ఇల్లందుల తిరుపతి, బూత్ అధ్యక్షులు బోనగిరి రాజేష్, వరికోలు నాగరాజు, పేరాల శ్రీనివాస్, నాయకులు వొద్దుల అశోక్, పచ్చిమట్ల శ్రీనివాస్, వేముల మధు, నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష

### విశ్వ నగరాల సరసన హైదరాబాదు చేర్చిన ఘనత కేటీఆర్‌దే..

### కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలి

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వినయ్ భాస్కర్



హనుమకొండ, వాయిస్ టుడే: కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జూబ్లీహిల్స్ లోని మోతీ నగర్, రెహ్మత్ నగర్ డివిజన్ల ఇంచార్జ్ హోదాలో పార్టీ కార్యకర్తలతో వినయ్ భాస్కర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ విశ్వ నగరాల సరసన హైదరాబాదును చేర్చిన ఘనత కేటీఆర్ కే దక్కుతుంది తెలిపారు. జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అకాల మరణం పార్టీకి తీరనిలోటని, వారి అకాల మరణంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైందని అన్నారు. జూబ్లీహిల్స్ ఓటర్ల మన్నన బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్న విశ్వాసాన్ని వినయ్ భాస్కర్ వ్యక్తం చేశారు. గులాబీ సైనికులంతా కష్టపడి ఈ ఉప ఎన్నికలల్లో కారు గుర్తుకు ఓటు వేయించి మళ్ళీ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. కాంగ్రెస్ మోసపూరిత, అమలు చేయని హామీలను, అసమర్థ పాలనను ప్రజలకు వివరించాలని సూచించారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో బీఆర్ఎస్ పాలన, కేసీఆర్, కేటీఆర్ పాత్రను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుదాం అని అన్నారు. హైదరాబాద్ లోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవించాలంటే బీఆర్ఎస్ పార్టీయే గెలవాలని దాస్యం వినయ్ భాస్కర్ కార్యకర్తలను విజ్ఞప్తి చేశారు.




## నిర్మల్ కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీల నిరసన

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (వాయిస్ టుడే): నిర్మల్ జిల్లా సోమవారం అంగన్వాడీ ఉద్యోగులు సమస్యల పరిష్కరించాలని ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించాలని సిఐడియూ జిల్లా కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు విద్యాబోధన బాధ్యతను అంగన్వాడికి టీచర్లకు హెల్పర్లకు ఇవ్వాలన్నారు అంగన్వాడిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏవో కు ప్రతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సురేష్ సి ఐ టి యు పాల్గొన్నారు.



## నిర్మల్ కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 18 (వాయిస్ టుడే): నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్నం కళ్యాణి జిల్లా అధికారులు గౌడ సంఘం సభ్యులు అమరవీరి నర్సాగౌడ్ బీసీ సంఘం నేతలు అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

### సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కలెక్టర్

### కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, గౌడ సంఘం నాయకులు

హనుమకొండ, వాయిస్ టుడే: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, పలువురు అధికారులు, బీసీ సంఘాల, గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధించిన ఘనతను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ కుల సంఘాల నాయకులు సుందర్ రాజ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

ఖమ్మం న్యాయవిభాగం: హత్య కేసులో రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామానికి చెందిన బలంతు నానీ(25)కి జీవిత ఖైదుతోపాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ ఖమ్మం రెండో అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వెంపటి అపర్ణ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. మద్యానికి బానిసైన నిందితుడు నానీ మద్యం కోసం అదే గ్రామానికి చెందిన తెల్లూరి రమేశ్‌ను డబ్బులు అడిగాడు. డబ్బులివ్వకుండా తనను తిట్టాడనే కారణంతో 2023, జనవరి 12న కూరగాయలు కోసే కత్తితో అతనిపై దాడి చేశాడు. తీవ్ర గాయాలు కావడంతో అసుపత్రిలో చికిత్స పొందుతూ రమేశ్ మరణించాడు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి.. నిందితునిపై మోపిన అభియోగం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలిగి శంకర్ వాదించారు. విచారణ అధికారి ఎం.శ్రీనివాస్(సీఐ), లైజన్ అధికారులు కె.శ్రీకాంత్, కె.శ్రీనివాసరావు, డి.నాగేశ్వరరావు, సీడీఓ యు.సాంబశివరావు, ఎస్‌డీ.అయూబ్ సహకరించారు. ప్రాసిక్యూషన్, పోలీసు అధికారులను సీపీ సునీల్‌దత్ అభినందించారు.

## సాగర్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల



నాగార్జునసాగర్ ఆగస్టు 18 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు శ్రీశైలం నుండి నీటి రాక 3,31,669 క్యూసెక్కులుగా ఉన్నది. దాంతో ప్రాజెక్ట్ అధికారులు ప్రధాన డ్యాం 18 రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల ఎత్తు ఎత్తి 8 గేట్లు పది అడుగుల మేర ఎత్తి మొత్తం 2,51,182 క్యూసెక్కుల నీటిని దిగువకు విడదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 585.80 అడుగులుగా ఉన్నది.

ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 299.7430 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 6006 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా4949క్యూసెక్కులు, మెయిన్ పవర్ హౌస్ ద్వార 28,826క్యూసెక్కులు, క్రస్ట్ గేట్లు ద్వారా 2,51,182 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీద్వారా 2,400 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు మొత్తం నీటి విడుదల 2,93,663 క్యూసెక్కులుగా ఉన్నది.



## గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శిగా పి ముకుందం గౌడ్

చేవెళ్ల...ఆగస్టు18(వాయిస్ టుడే) శంకర్ పల్లి గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా చేవెళ్ల మండల గొల్లగూడ గ్రామానికి చెందిన పి ముకుందం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షులు రేవట్ల మల్లేష్ గౌడ్.. ముకుందం గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. మండల అధ్యక్షుడిగా బొబ్బిలి కుమార్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడిగా అలిమెల శేఖర్ గౌడ్ లకు రాష్ట్ర అధ్యక్షుడు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముకుందం గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి గౌడ కులస్తులకు సంబంధించిన పథకాలను వారికి చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ గౌడ్ కు ముకుందం గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.




## సర్వాయి పాపన్నగౌడ్ పోరాటం భావితరాలకు ఆదర్శం

కొత్తగూడెం కలెక్టరేట్: బానిసత్వానికి వ్యతిరేకంగా, బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కొనియాడారు. ఆయన జీవితచరిత్ర భావితరాలకు ఆదర్శమని తెలిపారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంత్యు త్సవాలను కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పాపన్న కులవృత్తిని గౌరవిస్తూనే నిరంకుశత్వానికి, దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించారని చెప్పారు. గెరిల్లా తరహాలో సైన్యాన్ని తయారుచేసి మొగల్ సామ్రాజ్యానికి, గోల్కొండ నవాబులకు వ్యతిరేకంగా ఉద్యమించారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను కుల వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి ఇందిర, పోరిక కరంచంద్, గౌతమ్, సరిత, ఎల్.రాజయ్య, ఎం.మోహన్‌రావు, బండి రాజుగౌడ్, బత్తుల సురేష్, బండి ప్రసాద్, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రైతాంగ సంక్షేమం కోసం కృషి చేయాలి: కాసర్నేనిరాజా

(కృష్ణా జిల్లా ప్రతినిధి)గన్నవరం: సహకార సంఘాల పాలకవర్గాలు రైతాంగ సంక్షేమం,సంఘాల బలోపేతానికి కృషి చేయాలని టిడిపి గన్నవరం నియోజకవర్గ నాయకులు కాసర్నేని రాజా అన్నారు.కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం వెల్దిపాడు పిఎసిఎస్ లో సోమవారం త్రీ మెన్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. వెల్దిపాడు సొసైటీ చైర్ పర్సన్ గా నెక్కలపూడి రాజమన్నార్, కమిటీ సభ్యులుగా కొట్నాని శ్రీనివాసరావు, పాతూరి శివరాం లు నియమితులయ్యారు. వీరికి కేడీసీసీ ఉంగుటూరు బ్రాంచ్ మేనేజర్ పఠాన్ షరీబ్ నియామక పత్రాలు అందజేశారు. వెల్దిపాడు సొసైటీకి చైర్ పర్సన్ గా నియమితులైన నెక్కలపూడి రాజమన్నార్ ను,కమిటీ సభ్యులను అభినందించారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాసర్నేని రాజా మాట్లాడుతూ సహకార సంఘాల పాలకవర్గాలు నిత్యం రైతులకు అందుబాటులో ఉండి రైతాంగ సమస్యలు పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. అలాగే సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొలుసు రవీంద్ర, ఉంగుటూరు సర్పంచ్ కాటూరి వరప్రసాద్, నాయకులు పోతినేని రామకృష్ణ,నెక్కలపూడి వెంకట అప్పారావు, కొట్నాని మోహన్ రావు వెంకయ్య,గొంగాడ సాంబశివరావు, గన్నవరం ఏఎంసీ మాజీ డైరెక్టర్ బొకినాల కిరణ్ వెన్నోతల తొట్టగుంట నాగవరప్పాడు వెల్దిపాడు గ్రామాల రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి నిర్మల్ అడిషనల్ కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (వాయిస్ టుడే): సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు సోమవారం మామాడ మండల పరిమళ గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు అనంతరం ఆయన అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్ జిల్లా వైద్య అధికారి రాజేందర్ ఎంపీడీవో సునీల్ రెడ్డి డాక్టర్ మౌనిక పాల్గొన్నారు

## నిర్మల్ జిల్లాల్లో వైద్య శిబిరాల ఏర్పాటుకు కలెక్టర్ ఆదేశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (వాయిస్ టుడే) : జిల్లాలోని వర్షాల కారణంగా వ్యాధులు ప్రజల కుండనివారణ చర్యలు చేపట్టాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు ఇందులో భాగంగా ఫ్రీ ఫర్ సర్వే నిర్వహించి అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు అదేవిధంగా పంట నష్టలపై నివేదికలు పంపించాలని పట్టణాలను గ్రామాల్లో పరిశుద్ధ పనులు నిరంతరం కొనసాగించాలని ఆమె తెలిపారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు నిర్మల్ ఎస్పీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 18 (వాయిస్ టుడే): నిర్మల్ జిల్లాల్లో డీజే లౌడ్ స్పీకర్లు వినియోగంపై నిషేధం విధిస్తూ జిల్లా ఎస్పీ జానకి షర్మిల సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు శబ్దం కాలుష్యం వల్ల ప్రజలకు అసౌకర్యంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆమె పేర్కొన్నారు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటలక వరకు శబ్ద పరికరాల పూర్తిగా నిశ్శబ్దమని ఎస్పీ స్పష్టం చేశారు అనుమతి లేకుండా వాడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## బొమ్మకల్లు గ్రామంలో పాడిశెట్టి చిన్న సోమయ్య మృతి



పెద్దవంగర: మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన పాడిశెట్టి చిన్న సోమయ్య (85) సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే తొర్రూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జాటోతు నెహ్రూ నాయక్ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. "సోమయ్య మరణం కుటుంబానికి తీరని లోటు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారు భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్.ఎం.పి డాక్టర్ పోడిశెట్టి సైదులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.